**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం


Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:290 | బుధవారం , మే 21 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు..

# ఏపీ కేబినెట్ నిర్ణయం



- తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్ల ప్రాజెక్టుకు.
- కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు.
- ఎకరానికి రూ.5 లక్షల చొప్పున భూమి కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది.
- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం: 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.
- పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ తరలింపు: హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు ఆమోదం.

మిగతాది 2లో



## రేషన్ స్థానంలో నగదు బదిలీ..

### మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ

అమరావతి: విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు(%జష్ట్రుఱఅతీఝఎబ%) అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు జరిపారు.

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

- భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
- జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభమవుతాయి.
- ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపారు.

2లో

# కాళేశ్వరం కమిషన్ దూకుడు



2లో

- విచారణలో మరింత వేగం
- కెసిఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీస్లు

## ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల..

### టాప్ 10 ర్యాంకర్లు వీరే..

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్-2025 ఫలితాలు విడుదలయ్యాయి.

పేజి 2లో



## భారీ నష్టాల్లో సూచీలు:

### సెన్సెక్స్ 873 పాయింట్లు డౌన్.. 24,700 దిగువకు నిఫ్టీ



2లో

## బోరుగడ్డ అనిల్‌కు 14 రోజుల రిమాండ్



గుంటూరు: రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు గుంటూరు ఆరవ అదనపు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. తన స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలంటూ పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును 2016 మే 9న అనిల్ బెదిరించారు. సర్వేయర్ ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో అనిల్ గత ఎనిమిదేళ్లుగా కోర్టుకు హాజరు కావడంలేదు. దీంతో ఇవాళ పీటీ వారెంట్‌పై అనంతపురం జైలు నుంచి పోలీసులు గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. వచ్చే నెల మూడో తేదీ వరకు రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు.

# సంపాదకీయం

## భూతాలు సృష్టికర్తలనూ ధిక్కరిస్తాయి

'ప్రజల జ్ఞాపకశక్తి చాలా స్వల్పం' అనే మాట మనం తరచూ వింటూంటాం. దీన్నొక బలహీనతగా రాజకీయ నాయకులు భావిస్తారు. ప్రజలు దీన్ని అధిగమించలేరనీ, అందుకే పాత వాగ్దానాలను విస్మరిస్తున్నా, గతంలో చేసిన ఘోర తప్పులను చేయలేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నా నెగ్గుకు రాగలుగుతున్నామనీ నమ్ముతారు. నిత్యజీవన సమరంలో ఏదోరకంగా బండి నెట్టుకు రావటానికే శక్తులన్నీ కూడదీసుకుంటున్న సగటు మనిషి విస్తృత సమాజంలో జరిగే పరిణామాలను ఒక లెక్క ప్రకారం గుర్తుపెట్టుకోలేడు. వాటి ఆధారంగా మంచిచెడులపై అన్ని సందర్భాల్లోనూ స్పందించలేడు. బహుళపార్టీ ప్రజాస్వామ్యంలో సైతం కపటత్వానికీ, మోసానికీ, వాగ్దాన భంగతకూ ఈ బలహీనతే ప్రధానకారణం. సాధ్యమైనంతవరకూ సాధారణ ప్రజలను వర్తమానంలోనే ఉంచి చరిత్ర స్పృహలేకుండా చేయటంలోనే దారుణాలన్నీ విస్మరణకు గురవుతాయి. వాటికి కారణమైన రాజకీయ పార్టీలూ, వ్యక్తులూ పాపంలో తమకు వాటాలేదన్నట్లుగా వ్యవహరిస్తూ పెద్దరికాన్ని ప్రదర్శిస్తారు. పహల్గాం దారుణం తర్వాత భారత్%-%పాక్ మధ్య సాగిన సైనిక దాడులు, ప్రతిదాడులను ప్రస్తావిస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకే వస్తాయి. భారత్%-%పాక్ మధ్య నెలకొన్న వైషమ్యాల్లో అమెరికా పాత్ర లేనేలేదనీ వాటితో తమకున్న సంబంధం ఏమిటనీ ప్రశ్నించారు. మే 9న ఈ ప్రకటన చేసి 10వ తేదీకల్లా మాటమార్చి భారత్%-%పాక్ మధ్య కాల్పుల విరమణకు తమ మధ్యవర్తిత్వమే కారణమని చెప్పుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే భారత్%-%పాక్‌ల మధ్య సైనిక సంఘర్షణలను ఆపివేసి అణుయుద్ధ ప్రమాదం నుంచి ప్రపంచాన్నే రక్షించానని ఆర్భాటంగా ప్రకటించుకున్నారు. మొత్తం వ్యవహారంలో అమెరికా పాత్ర ఎంతో ఇప్పుడే చెప్పలేం. కాలం గడిస్తేనే నిజాలు వెలుగులోకి వస్తాయి. యుద్ధ సమయాల్లో ప్రభుత్వాలు అసలు విషయాలన్నిటినీ చెప్పవు. పాక్షిక సత్యాలనే చెబుతాయి. విజయగాథలనే ఎక్కువగా వినిపిస్తాయి. వైఫల్యాలను విస్మరిస్తాయి. తీసుకున్న నిర్ణయాలను సమర్థించుకుంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తాయి. నిష్పాక్షికంగా చరిత్రను పరిశీలిస్తే భారత్%-%పాక్ మధ్య సంఘర్షణలకు దోహదం చేస్తున్న ప్రతివిషయంలోనూ అమెరికా పాత్ర గణనీయంగానే కనపడుతుంది. ఇస్లామిక్ తీవ్రవాదాన్నే తీసుకుంటే అమెరికా నిర్వహించిన పాత్రను తక్కువచేసి చూడలేం. 1980లకు ముందు కూడా భారత ఉపఖండంలో మతతత్వాలు ఉన్నాయి. హిందూ%-%ముస్లింల మధ్య సంఘర్షణలకు లక్షలమంది బలైపోయారు. ముస్లింలను ప్రత్యేక జాతిగా పేర్కొంటూ వారి కోసం పాకిస్థాన్ ఏర్పడాలనే వాదమూ, హిందువుల ఆధిపత్యమే చెల్లుబాటు కావాలనే సిద్ధాంతమూ అనేక రూపాల్లో వ్యక్తమై విపరీత సంఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది. దీన్ని అతికష్టం మీద అధిగమించి భారత్‌లో లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచగలిగారు. మతప్రాతిపదికగా పాకిస్థాన్ దేశంగా ఏర్పడినా లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరుచుకోలేక తొలి నుంచీ సంక్షోభాల్లో, నియంతృత్వాల్లో కూరుకుపోయింది. కశ్మీర్ సమస్యపై 1980ల వరకూ భారత్%-%పాక్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా ఇస్లామిక్ తీవ్రవాదం వ్యవస్థీకృతంగా మారి, విపరీత సిద్ధాంత ప్రచారంతో, టెర్రరిస్టు చర్యలతో పెనుసమస్యగా పరిణమించలేదు. 1979లో ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యను సేనల ప్రవేశంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అమెరికా%-%రష్యాల మధ్య 1945 నుంచి కొనసాగుతున్న ప్రచ్ఛన్నయుద్ధం (కోల్డ్‌వార్) అప్పటి నుంచి కీలకమలుపు తిరిగింది. రష్యను సేనలను ఆఫ్ఘాన్ నుంచి పారదోలటానికి అమెరికా అనుసరించిన వ్యూహం, చేపట్టిన చర్యలు ప్రపంచచరిత్రనే రక్తసిక్తం చేశాయి.

అల్‌ఖయదా, ముజాహిద్దీన్, తాలిబాన్ లాంటివే కాదు ఇంకా వేర్వేరు పేర్లతో వ్యవహరిస్తూ అనేక దేశాలను కుదిపివేస్తున్న టెర్రరిస్టు ముఠాలన్నీ అమెరికా ఆఫ్ఘాన్ వ్యూహం నుంచే ప్రాణం పోసుకున్నాయి. ఆ వ్యూహం అమలుకు కార్యక్షేత్రంగా పాకిస్థాన్ మారిపోయింది. అక్కడి సైనిక నియంతృత్వాన్ని ఆ వ్యూహమే బలోపేతం చేసింది. పాకిస్థాన్ సమాజాన్ని సైనిక ఉక్కుచట్రంలో బంధించింది. మతం ఆధారంగా తీవ్రవాదాన్ని సృష్టించటం సాపేక్షికంగా తేలిక. కానీ అది బలపడిన తర్వాత దాన్ని నియంత్రించటం చాలా కష్టం. అగ్రరాజ్యాలు అత్యాధునిక ఆయుధాలను తయారు చేయొచ్చు. మానవరహిత ఆయుధాలతో మారణహోమాలను సృష్టించొచ్చు. కానీ హృదయాల్లో పాతుకుపోయిన భావాలను పెకలించటం కష్టమైన పని. మతతత్వ భూతాలకు ప్రాణంపోసిన తర్వాత అవి స్వతంత్రజీవుల్లా వ్యవహరిస్తాయి. సొంత లక్ష్యాలను ఏర్పరచుకుంటాయి. అలా వ్యవహరించబట్టే అల్‌ఖయదా చేతుల్లో అమెరికా కనీవినీ ఎరగని దారుణాన్ని, భయోత్పాతాన్ని చవిచూసింది. పాకిస్థాన్‌కూ ఈ గతి తప్పటంలేదు. అమెరికా కోసం ఆఫ్ఘానిస్థాన్‌లో, కశ్మీర్ కోసం భారత్‌లో తీవ్రవాదులను తయారుచేసి పులిమీద స్వారీ చేస్తోంది. చివరికి ఆఫ్ఘనిస్థాన్ నుంచే తీవ్ర అస్తిత్వ ముప్పును ఎదుర్కొంటోంది. బలూచీస్థాన్‌పై పట్టును కోల్పోతోంది. తాను సృషించిన తాలిబన్లలోని ఒక శాఖే పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రముఖ అమెరికా చరిత్రకారుడు స్టాన్లీ వోల్‌పర్ట్ 2010లో పేర్కొన్న ప్రకారం ముస్లిం టెర్రరిస్టులు అధికంగా ఉన్న దేశం పాకిస్థానే. డబ్బులు, ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన తీవ్రవాద సిద్ధాంతానికి ప్రాచుర్యం లభించదు. దాన్ని మించి చేయగలగాలి. అమెరికా అదీ చేసింది. ఇస్లాం గొప్పమతమనీ, అది తీవ్ర ప్రమాదంలో పడిందనీ, దేవుడిని నిరాకరించే కమ్యూనిస్టుల చేతుల్లోకి అఫ్ఘానిస్థాన్ వెళ్లిపోయిందనీ, ప్రతి ముస్లిమూ పవిత్రయుద్ధాన్ని (జిహాద్) చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ పెద్దఎత్తున ప్రచారం చేసింది.

అఫ్ఘాన్‌లో పవిత్రయుద్ధానికి తరలిరావాల్సిందిగా రకరకాల రూపాల్లో ముస్లింలకు పిలుపునిచ్చింది. అరబ్బు, మధ్య ఆసియా, ఉత్తర ఆఫ్రికాల నుంచే గాక యూరపు నుంచి కూడా ముస్లింలు తరలివచ్చారు. అయితే ఆఫ్ఘానిస్థాన్ నుంచి పొట్టచేతబట్టుకుని పాక్‌కు తరలివచ్చిన 40 లక్షల మందితో పోల్చితే వీళ్ల బలగం చాలా తక్కువ. తరలి వచ్చిన వారిలో అనువైన లక్షలాది వ్యక్తులకు ఆయుధాలు, డబ్బుని సమకూర్చి రష్యాసేనలపై మెరుపుదాడులకు శిక్షణ ఇచ్చారు. ఐఎస్‌ఐ, సీఐఏ నేతృత్వంలో శిక్షణశిబిరాలు ఏర్పాటయ్యాయి. కొత్త మదరస్సాలు, మతప్రచార సంస్థలూ పుట్టుకొచ్చాయి. వీటిల్లోనే ఇస్లామిక్ తీవ్రవాదాన్ని నూరిపోశారు. ఆఫ్ఘాన్ యుద్ధం కోసం పాకిస్థాన్‌కు అమెరికా 1980ల్లో 10 బిలియన్ డాలర్లను ఇచ్చింది. అప్పటికి కొన్ని నెలల ముందు పాక్ మాజీ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన మిలటరీ నియంత జియా ఉల్ హక్‌పై వ్యతిరేకత కూడా మొదలైంది. ఆఫ్ఘాన్‌లో పవిత్రయుద్ధం జియా గతిని మార్చివేసింది. 11 ఏళ్ల జియా నియంతృత్వ పాలనలో ఇస్లాం తీవ్రవాదం ఎప్పుడూలేని రీతిలో బలపడింది. అమెరికా తన మీద ఆధారపడటాన్ని అలుసుగా తీసుకుని పంజాబ్‌లో ఖలిస్థానీ తీవ్రవాదాన్ని కూడా జియా ఎగదోశాడు. అమెరికా సమకూర్చిన అత్యాధునిక ఆయుధాలతో అన్నివైపులా దాడులకు గురైన రష్యాసైన్యం 1989 చివరినాటికి ఆఫ్ఘాన్ నుంచి వైదొలగింది. రష్యన్ల బెడద తొలగిన తర్వాత తీవ్రవాదులు కశ్మీర్‌లోకి అడుగుపెట్టటం ప్రారంభించారు. అప్పటికే కశ్మీరీ ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుని ఉంది. ఎన్నికలు సక్రమంగా జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు సొంత నిర్ణయాలు తీసుకునే పరిస్థితి పోయింది. ఆర్టికల్ 370 కల్పించిన ప్రత్యేకతలన్నీ అప్పటికే చాలా భాగం తొలగిపోయాయి.

భూముల కొనుగోలు, ఉద్యోగాల్లో స్థానికత మినహా మిగతా ప్రత్యేకతలంటూ ఏమీలేవు. ఆర్థికాభివృద్ధి అంతంతమాత్రంగానే జరిగింది. 1947, 1965, 1971లో భారత్%-%పాక్ మధ్య జరిగిన యుద్ధాలు, అంతర్గత అసంతృప్తుల వల్లా 1975 నాటికే సైన్యం ఇతర బలగాలు కలిపి 5 లక్షలకు పైగా భద్రతాదళాలు కశ్మీర్‌లో తిష్ఠవేశాయని వోల్‌పర్ట్ పేర్కొన్నారు. అధికార లెక్కల ప్రకారమే 1990%-%95 వరకూ 13000 మంది భద్రతాదళాల చేతుల్లో హతమయ్యారనీ, అనధికార లెక్కల ప్రకారం ఆ సంఖ్య 50,000 దాకా ఉండొచ్చని కూడా వోల్‌పర్ట్ పేర్కొన్నారు. 2001 సెప్టెంబర్ 11 ఘటనల తర్వాత 'వార్ ఆన్ టెర్రర్' పేరుతో ఆఫ్ఘాన్‌పై అమెరికా మొదలుపెట్టిన యుద్ధంతో పాకిస్థాన్‌కు మరోసారి 10 బిలియన్ల డాలర్లు వచ్చిపడ్డాయి. అల్‌ఖయదా తీవ్రవాదులకు ఆశ్రయమిచ్చిన తాలిబన్లు ఆఫ్ఘాన్‌లో 1996లోనే అధికారంలోకి వచ్చారు. రష్యన్ వ్యతిరేక ఆఫ్ఘాన్ యుద్ధంలో 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితితో అనాథలైన పిల్లల నుంచి తాలిబాన్లు తయారయ్యారు. ఛాందస ముల్లాల నేతృత్వంలో కుటుంబ ప్రేమలు లేకుండా కరడుకట్టిన మధ్యయుగాల భావాలతో పెరిగిన తాలిబన్లకు... ఆధునిక నాగరికతతో వచ్చిన ప్రతి సాంకేతిక సౌకర్యంతో పాటు సంగీతం, శిల్పం, చలనచిత్రం ఇస్లాంకు విరుద్ధంగానే కన్పించాయి. అట్లాంటి

## ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల.. టాప్ 10 ర్యాంకర్లు వీరే..

మొదటిపేజీ తరువాయి

విశాఖ, ఏయూ ప్రాంగణం: రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్–2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విశాఖలో ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఐసెట్ పరీక్ష 34,131మంది విద్యార్థులు రాయగా.. 32,719మంది క్వాలిఫై అయ్యారు. ఈ పరీక్షలో 95.86శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.
ఫలితాల కోసం క్లిక్ చేయండి
ఐసెట్ ఫలితాల్లో టాప్ 10 ర్యాంకర్లు వీరే..
ఐసెట్‌కు మొత్తంగా 37,572మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 94 పరీక్ష కేంద్రాల్లో మే 7న ఐసెట్ నిర్వహించగా.. 34,131మంది పరీక్షకు హాజరయ్యారు. ఐసెట్‌లో 32,719మంది క్వాలిఫై కాగా.. వీరిలో 15,176మంది అబ్బాయిలు, 17,543మంది అమ్మాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మనోజ్ మేకా (విశాఖ) అత్యధిక మార్కులతో ఒకటో ర్యాంకు సాధించగా.. ఆ తర్వాత ర్యాంకుల్లో ద్వారకచర్ల సందీప్ రెడ్డి (వైఎస్ఆర్ కడప), ఎస్. కృష్ణసాయి (ఎన్టీఆర్ జిల్లా), వల్లూరి సాయిరాం సాత్విక్ (హైదరాబాద్), రేవూరి మాధుర్య (గుంటూరు), షేక్ బషీరున్నీషా (అనకాపల్లి), వి. అజయ్ కుమార్ (తిరుపతి), భీశెట్టి హరి వెంకట ప్రసాద్ (తూర్పుగోదావరి), ఎస్. గణేశ్ రెడ్డి (విశాఖపట్నం), మహేంద్ర సాయి చామా (తిరుపతి) నిలిచారు.

## భారీ నష్టాల్లో సూచీలు:

### సెన్సెక్స్ 873 పాయింట్లు డౌన్.. 24,700 దిగువకు నిఫ్టీ

మొదటిపేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా.. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు క్షీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది.
సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,059.42) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

**కారణాలు ఇవే..**

అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాలతో మన మార్కెట్లు పడ్డాయి.
గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత మదుపర్లు (%ఖీ××%) మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.238 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు.
భారత్–పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది.
ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.
మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్‌లో పెద్ద సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాల్లో కొత్తగా కొవిడ్ కేసులు నమోదు కావడమూ మార్కెట్ నెగటివ్‌గా తీసుకుందని అనలిస్టులు భావిస్తున్నారు.

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

మొదటిపేజీ తరువాయి

భూ సమస్యల శాశ్వత పరిస్కారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయార్లను కొత్తగా నియమిస్తున్నట్లు చెప్పారు.
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు.
రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు.
తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు.

## ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు..

# ఏపీ కేబినెట్ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముత్తుకూరులో ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు కేబినెట్ అనుమతిచ్చింది. ఇక్కడ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్లు, కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఎకరానికి రూ.5 లక్షల చొప్పున భూమి కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

**కేబినెట్ నిర్ణయాలు ఇవే..**

2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి కేబినెట్ ఆమోదం
హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు ఆమోదం
విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీసెంటర్ల ఏర్పాటుకు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి అనుమతి
అమరావతి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం
దుకాణాల ద్వారా రేషన్, ఇతర సరకులు ఇచ్చే ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చ
భోగాపురం వద్ద 500 ఎకరాలు కేటాయించే మంత్రుల బృందం ప్రతిపాదనకు ఆమోదం
ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం
పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు కేబినెట్ ఆమోదం
రూ.30 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం
మంత్రివర్గ అజెండాలోని అంశాల తర్వాత తాజా పరిణామాలపై చంద్రబాబు చర్చించారు. మద్యం స్కామ్‌పై విచారణ పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. ఎవరూ తొందరపడి మాట్లాడి అనవసర వివాదాలను తావివ్వొద్దని మంత్రులకు సూచించారు. ప్రధాని ఆధ్వర్యంలో జరిగే యోగా డేను విజయవంతం చేయాలన్నారు.

## కాళేశ్వరం కమిషన్ దూకుడు

మొదటిపేజీ తరువాయి



కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇ ం త ్ క ా ల ం అ ధి, కా ర ు ల న ు విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు– మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు– అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా–టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ–కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు– చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్‌ఈలతో పాటు– రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు– బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు– సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు– సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు– ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు– తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కొంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## ఐపీఎల్ 2025: ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలు ఖరారు.. ఫైనల్ ఎక్కడంటే?




ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్ వేదికలను బీసీసీఐ ఖరారు చేసింది. ముల్లాన్‌పుర్, అహ్మదాబాద్‌లో నాలుగు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మే 29న జరిగే క్వాలిఫయర్ 1, మే 30న జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పుర్ ఆతిథ్యమిస్తుంది. క్వాలిఫయర్ 2 (జూన్ 1), ఫైనల్ (జూన్ 3) అహ్మదాబాద్‌లో జరుగుతాయి. ఈ మేరకు బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. మిగిలిన ఒక్క బెర్తు కోసం ముంబయి ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ పోటీపడుతున్నాయి.

**ఆర్సీబీ మ్యాచ్ లఖ్‌నవూలో**

మే 23న బెంగళూరు వేదికగా ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరగాల్సి ఉంది. మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. దీంతో ఈ మ్యాచ్‌ను లఖ్‌నవూకు తరలించారు. హైదరాబాద్‌తో మ్యాచ్ తర్వాత ఆర్సీబీ మే 27న లఖ్‌నవూ వేదికగానే ఎల్ఎస్‌జీతో తలపడనుంది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌ను కూడా అక్కడికి తరలించారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**● కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన**

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.20) జనసముద్రం న్యూస్



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ ఈరోజు దేశంలో యుద్ధ వాతావరణం ఉన్నందువల్ల దేశవ్యాప్త సారథిక సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు మానుకొని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా వేసి ఈరోజు మే 20 దేశవ్యాప్తంగా నిరసన దినం పాటిద్దాం అని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి.ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్న్ ఎంప్లాయిమెంట్ ఆపరేటింగ్ విధానాన్ని రద్దు చేయాలి.సమాన పనికి సమాన వేతనం అమలు చేయట్లేదు వెంటనే అమలు చేయాలి నెలకు కనీస వేతనం,అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి పెన్షన్తో సహా సామాజిక భద్రతలో భాగస్వామ్యం చేయాలి పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి ఎన్టీఆర్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలి.బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అర్హతపై ఉన్న సీలింగ్ తొలగించాలి.గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసి యూనియన్ ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా చేయాలి.పెరిగిన ధరలను నియత్రించాలి.పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పనులను తగ్గించాలి.ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలి.ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి ప్రైవేటీకరణను అరికట్టాలి.నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ ఎన్ ఎం పి ను రద్దు చేయాలి బొగ్గు గనులతో సహా గనుల నుండి వచ్చే లాభాల్లో 50% వాటాను స్థానిక ప్రజలకు ముఖ్యంగా ఆదివాసీలు మరియు రైతులు అభివృద్ధి కోసం అందులో వచ్చేటువంటి ఆదాయాన్ని కేటాయించాలి.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర సి-50% నిర్ధారించాలి విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలి.విద్యుత్ ప్రవేటికలను ఆపాలి.స్మార్ట్ మీటర్లను పెట్టకూడదు.ప్రజలు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించకుండా పరిశ్రమ యజమాని లేదా పని చేయించుకుంటున్న యజమానికి కొమ్ముకాస్తున్నారని వారు వివరించారు.నూతన విద్య విధానాన్ని ఎన్విపిని 2020 ను రద్దు చేయాలి.కార్మికులందరికీ గృహ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో కేటాయించకుండా ప్రభుత్వ భూములను ప్రైవేటు కార్పోరేట్లకుకు అప్పచెప్తూ,సంవత్సరాల తరబడి లీజుకు ఇస్తున్నారు.ప్రభుత్వాలు వాటిని ఉపసంహరించుకోవాలి.వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందించి వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి.అధిక సంపన్నుల పైన పన్ను విధించాలి,కానీ పన్నులు విధించకుండా కోట్ల రూపాయలు వాళ్లకి కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నది, రైతులకు సబ్సిడీలు ఎత్తేసి ఎరువులు,పురుగు మందుల ధరలను పెంచి దుర్మార్గంగా వ్యవహరిస్తుంది.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలి.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నదని అన్నారు.గత 100 సంవత్సరాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసి దేశంలో అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని చూస్తుంది.దీనివల్ల కార్మికులు తీవ్ర అన్యాయానికి గురి అయ్యి శ్రమ దోపిడికి గురి అవుతారు కాబట్టి,నాలుగు లేబర్ కోడ్స్ రద్దు,ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సంఘాలు ఎస్కేయం సంయుక్త కిసాన్ మోర్చా సూచిస్తుంది.జూలై 9లోపు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అన్నారు 2025 -26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని అన్నారు.ఉపాధి,నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి,అసమానతలు,ఆరోగ్య,రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రా రెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,దాసరి లక్ష్మయ్య,గౌటి సత్తయ్య,పాక శేఖర్ ,పెద్దమ్మల కృష్ణ, కొలిపాక వెంకటేష్, గులేని సత్తయ్య, పాలడుగు రవి, నర్సమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన జక్కి నగేష్



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.20) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల నూతన తహశీల్దార్ గా శ్యామ్ సుందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ మాట్లాడుతూ బీబీనగర్ మండల లోని ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జా చేస్తే వాటిని వెనక్కి తీసుకోవాలలి.మండల వ్యాప్తంగా ఉన్న భూ సమస్యలన్నీ,విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల కోసం మరియు ప్రజలకు కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరగా ఇవ్వాలని,సమస్యలన్నీ పరిష్కరించాలని తహశీల్దార్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.మున్నా,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశి గౌడ్,నాయకులు జక్కి నరసింహ,దొంతి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా 34 వేల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు అందజేత



వెల్దండ,మే, 21(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట చరణ్ అనారోగ్యంతో హైదరా బాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందా రు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేశ మళ్ళ కృష్ణ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లా రు.స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 34 వేల రూ పాయల చెక్కును మంగళవారం నెంట చరణ్ తండ్రి కృష్ణయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయ కులు దుబ్బ తండ శ్రీనివాస్ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వల్ప అగ్నిప్రమాదం





జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 20

పట్టణంలోని వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రహదారి పక్కన ఉన్న చెట్లకు నిప్పు అంటుకొని కాలిపోతుండగా స్థానికులు గమనించి, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. దీంతో నలుగురు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పారు. పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు అగ్గిరవ్వలు అంటుకోకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామికి హుజురాబాద్ వాసుల ఘనస్వాగతం

## - పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 20

హుజురాబాద్ పట్టణానికి తొలిసారి విచ్చేస్తున్న శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారికి ఘనంగా స్వాగతం పలకాలని హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు స్వామివారు హుజురాబాద్ రామాలయాన్ని దర్శించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్న జీయర్ స్వామివారి పుణ్యదర్శనం హుజురాబాద్ కి ఒక మహాశుభసంధర్భమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకించి మున్సిపల్ కమిషనర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



స్వామివారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు రావడం నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, వైద్యం వంటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సమ్మయ్య, హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, ఎలక్ట్రిక్ డీఈ ఏడీ ఏఈ బీఆర్ఎస్ నాయకులు గందే శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ పూర్ణచందర్ ,ముత్యం రాజు ,రమేష్ మరియు ఇతర నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసిపి గా వాసంశెట్టి మాధవి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 20




హుజురాబాద్ పట్టణానికి నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా వి. మాధవి నియమితులయ్యారు. గతంలో కరీంనగర్ సిసిఆర్బి ఏసీపీగా పనిచేసిన ఆమెను తాజాగా హుజురాబాద్కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతకుముందు హుజురాబాద్ ఏసీపీగా పనిచేసిన శ్రీనివాస్ జీ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. నూతన ఏసీపీ మాధవి బుధవారం లేదా శుక్రవారం విధుల్లో చేరే అవకాశం ఉందని సమాచారం. ఈ నియామకం హుజురాబాద్ పోలీస్ శాఖలో కొత్త మార్పులకు నాంది పలకనుంది.

## రేణుక దేవి మహోత్సవంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 20 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో శ్రీ రేణుక దేవి మహోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్కడ ఇల్లే లేదు పిల్లర్లకు పులిచింత చెట్లకు పెద్దపల్లి మున్సిపల్ టాక్స్ వసూల్ ..!!



**● మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బొంకురి సుభాష్**

జనసముద్రం న్యూస్ : మే 20 పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా లో గల 7 వ వార్డులోని విద్యానగర్ లో మున్సిపల్ అధికారుల వసూళ్లకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఇల్లు లేకున్నప్పటికీ, ఇంటి నిర్మాణం జరుగకున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పన్ను వసూలు చేసినట్లుగా రిసిప్టులను ఇస్తున్నారని, 1999 సంవత్సరంలో డిపిఓ కరీంనగర్ ఇచ్చిన స్టే ఆర్డర్ ప్రకారంగా ఆపివేసిన నిర్మాణం నిర్మాణ దశలో శిథిలావస్థలో ఉన్నప్పటికీ గర్రెపల్లి విశ్వనాథం అను వ్యక్తి మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై దొంగ పన్ను వసూలు రసీదులను తీసుకొని కోర్టులో ఉన్న కేసును తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వాన్ని, కోర్టును మోసం చేస్తున్నారని



బాధితుడు బొంకూరి సుభాష్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ను ఆశ్రయించినట్లుగా తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని 7వ వార్డులోని విద్యానగర్ లో 693 సర్వే నంబర్ లో ఉన్న భూమిలో సమస్య పరిష్కారం అయ్యేవరకు ఎలాంటి నిర్మాణం చేపట్టరాదని పెద్దపల్లి ఈవో కు స్టే ఆర్డర్ కాపీని పంపించినప్పటికీ మున్సిపల్ శాఖ నుంచి పన్ను వసూలు చేసినట్టుగా రసీదులు ఇవ్వడం మున్సిపల్ శాఖ పనితీరు తెలుపుతుంది. కాబట్టి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని నాకు న్యాయం చేయాలని బాధితుడు బొంకూరి సుభాష్ కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.20) జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురైన జిట్టా మల్లేశం కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కొరకు మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్,ఓ.బి.సి జిల్లా చైర్మన్ గోదా రాహుల్ గౌడ్ కలసి తెలంగాణ రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సిఫారసు చేయడం జరిగింది.మంత్రి ద్వారా మంజూరైనా 60,000/-చెక్కును జిట్టా మల్లేశం కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ మెంబెర్ గోదా నరేందర్,నాయకులు కనకుంట్ల పాండు,రిటైర్డ్ ఎస్సై నసిరద్దీన్,మాజీ సింగిల్ విండో డైరక్టర్ ఫకీర్,మాజీ వార్డు మెంబెర్ మట్టా శ్రీను,గౌడ సంఘం అధ్యక్షులు గోదా సాయిలు,యువజన నాయకులు గోదా శివ,ఎం.డి షానూర్,గోదా మల్లేష్,సందెల అశోక్,గుమిడెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 20**

మహబూబాబాద్ జిల్లా మే 20న దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను దేశాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృశ్య జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జూలై 9 కి వాయిదా వేసినందున ఈరోజు దేశవ్యాప్తంగా నిరసన దినాలు పాటించాలని జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఎనిమిది గంటల పని దినాలకు బదులు 12 గంటల పని దినాలు తీసుకువచ్చే విధానాన్ని రద్దు చేయాలని వీటికి నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9న జరగబోయే సారాత్రిక సంఘం జయప్రదం చేయాలని కోరారు. 100 సంవత్సరాల క్రితం కార్మిక హక్కుల కోసం అనేక



ఉద్యమాలు నిర్వహించి కార్మిక నాయకులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం వచ్చాక ఆ హక్కులను కాలరాశి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కార్మిక వ్యతిరేక కోళ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధానాన్ని అవలంబిస్తున్నారని అన్నారు, దేశంలో 40 కోట్ల మంది సంఘటిత ఆ సంగటిత కార్మికులు ఉన్నారు వారికి పనులు లేక పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వెళు తున్న స్థితి కొనసాగుతుంటే కనీసం కార్మికునికి సంక్షేమ బోర్డు లేవు కార్మిక హక్కులు లేకపోగా ఈ నాలుగు నల్ల చట్టాలు రావడం వల్ల కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతాడని సంఘం పెట్టుకునే పరిస్థితి ఉండదని పారిశ్రామికవేత్తలకు కార్మికుడు కట్టు బానిసగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, అలానే దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానిని పక్కనపెట్టి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థని తీసుకువచ్చి చాలి చాలని వేతనాలతో 12 గంటల పని చేయించుకుంటూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మికుల్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక ఉద్యమాల్ని దృష్టిలో పెట్టుకొని నాలుగు లేబర్ కోళ్లని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ సిఐటియు బయ్యారం మండల కార్యదర్శి వల్లాల వెంకన్న పాల్గొని ప్రసంగించగా ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య టియుసిఐ బయ్యారం ఏరియా కార్యదర్శి పూజా లచ్చయ్య సిఐటియు బయ్యారం మండలం నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్కను కలిసి పూల మొక్క అందించిన దైద వెంకన్న



**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 20**

మహాబూబబాద్ జిల్లా వాల్ట్ తెలంగాణ రాష్ట్ర నీరు. భూమి మరియు చెట్ల చట్టం టీజీ వాల్ట అథారిటీ సమావేశం మంగళవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అధ్యక్షతన తెలంగాణ సెక్రటేరియట్ లో తన ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి మనుకోటకు చెందిన ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నకు అవకాశం దక్కింది. ఈ సమావేశాల్లో పలుఅంశాల పై చర్చించారు.అనంతరం సీతాక్కకు ఆక్సీజన్ ఇచ్చే మొక్కను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాధ బాలికలకు పాలిటెక్నిక్ డిప్లమా కోర్సో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

అనాధ, పాక్షిక అనాధ, నిరుపేద, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికల కొరకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా 2025 -26 సంవత్సరంనకు హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల బాలికలు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు కులం ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్ తో రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు భువనగిరి జిల్లా లోని బాల రక్షా భవన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఓల్డ్ మున్సిపల్ కాంప్లెక్స్, ఓల్డ్ బస్టాండ్, సెల్ ఫోన్ నెంబర్లు 9573727033, 9701182 198 లకు సంప్రదించవలెనని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన సమావేశం...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గం కేంద్రంలో ఐతా ఫంక్షన్ హాల్లో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్జర్వర్ శ్రీ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య గార్లు పాల్గొనడం జరిగింది ఇల్లందు మండలం, టౌన్ మరియు టేకులపల్లి మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు మరియు బీ-బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి లిఅధికారికంగా దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అభ్యర్థులందరూ లితమ దరఖాస్తులను పార్టీ గ్కెడ్‌లైన్స్ ప్రకారం సక్రమంగా



సమర్పించారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఈ దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని కోణాలనుండి వచ్చిన పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం శ్రద్ధాభక్తులతో, పార్టీ పరిపాలనా పద్ధతులకు అనుగుణంగా, విజయవంతంగా ముగిసింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పార్టీ పునర్నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, అందరితో కలసి నడిచే నాయకత్వం బలపడుతుందని నాయకులు ఆకాంక్షించారు.

# హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన బీజేపీ నాయకులు



- మే 22న జరగబోయే హిందూ ఏక్తా యాత్రను ఘనవంతంగా నిర్వహించండి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 20**

హనుమాన్ జయంతి సందర్భంగా మే 22న కరీంనగర్లో కేంద్ర మంత్రి మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరగబోయే హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లను మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ ఏర్పాట్ల సమీక్ష సమావేశం కరీంనగర్ వైశ్య భవన్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలతో పాటు యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఏక్తా యాత్రను గౌరవప్రదంగా మార్చాలని పిలుపునిచ్చారు. 13 ఏళ్ల క్రితం బండి సంజయ్ ప్రారంభించిన ఈ యాత్ర ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతినాడు ఇది ఘనంగా జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ పట్టణంలో వైశ్య భవన్ నుంచి సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ం

# రవి కిడ్స్ వేర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్. బిర్లా ఐలయ్య



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణం లోని స్థానిక ప్రిన్స్ మెడికల్ షాప్ పక్కన రవి కిడ్స్ వేర్ ను ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ముఖ్య అతిగా పాల్గున్ని ప్రారంభించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు యువత మరియు మహిళా లు వాణిజ్య రంగం లొ ముందుకు రావాలి అని తెలిపారు ఈ సందర్భంగా వద్దబోయిన రవి ఇలయ్య గారికి శాల్వా తు సత్కరించారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చల్లేరు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గున్నారు .

# రైతులను విస్మరించి వ్యవసాయ రంగాన్ని నీరుగారుస్తున్న ప్రభుత్వం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 20**

మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున విత్తనాలు,ఎరువులు రైతులకి సకాలంలో ఉచితంగా సరఫరా చేయాలని కోరుతు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతు ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలు కురిసి వ్యవసాయ సీజన్ ప్రారంభమయ్యింది,రైతులు దుక్కులు దున్నుకొనే పనిలో నిమగ్నమై ఉన్నారు. కానీ ప్రభుత్వం ఇంతవరకు ఎక్కడా కూడా విత్తనాలు,ఎరువులు రైతులకి అందుబాటులోకి తీసుకురానటువంటి పరిస్థితి ఉంది.రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాము అని ప్రగల్భాలు పలికి గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల విషయంలో ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్నారు. కావున రాష్ట్ర



ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకి వెంటనే ఎరువులు, విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కె.భాస్కర్ రెడ్డి. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బద్దుల పాపన్న, నాయకులు బాబురావు,రాము, యాకూబ్ పాషా,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి సుబ్బారెడ్డి అనారోగ్యంతో గురైన జిట్ట మల్లేశంకు ఆర్థిక సాయం.. బోధ శ్రీనివాస్ గౌడ్



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

బోనగిరి మండలంలోని బోల్లేపల్లి గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురైన జిట్టా మల్లేశం గారికి ముఖ్యమంత్రి సహాయానిది నుండి ఆర్థిక సహాయం కొరకు మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్ ,ఓ.బి.సి జిల్లా చైర్మన్ గోదా రాహుల్ గౌడ్ , తెలంగాణ రోడ్డు,భవనాల శాఖమంత్రి శ్రీ.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సిపారసు చేయడం జరిగింది,మంత్రి గారి ద్వారా మంజూరైనా 60,000/-చెక్కును జిట్టా మల్లేశం గారికి అందచేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ మెంబెర్ గోదా నరేందర్,నాయకులు కనకుంట్ల పాండు,రిటైర్డ్ ఎస్సై నసిరద్దీన్,మాజీ సింగిల్ విండో డైరక్టర్ ఫకీర్,మాజీ వార్డు మెంబెర్ మట్టా శ్రీను,గౌడ సంఘం అధ్యక్షులు గోదా సాయిలు,యువజన నాయకులు గోదా శివ,ఎం.డి షానూర్,గోదా మల్లేష్,సందెల అశోక్, గుమిడెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్రా డిస్టిక్ టౌర్నమెంట్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనబోయిన ఆంజనేయులు



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణం లోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఎన్ కాలేజీ లొ ఇంట్రా డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్ ను భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ముఖ్య అతిగా పాల్గున్ని మ్యాచ్ ను ప్రారంభించరు ఈ సందర్బంగా వారు మాట్లాడు తు యువత చెడు వేసానాలకు దూరం గా ఉండాలి అని తెలిపారు మరియు ఇలాంటి క్రీడా కారులు గా ఉన్నత శిఖరము అధిరోహించాలని తెలిపారు మరియు ఈ సమ్మర్ క్యాంపు వల్ల చాలా మంది వారి క్రీడా నైపుణ్యం పెరిగిందని తెలిపారు ఈ మ్యాచ్లో వివిధ జిల్లాల నుంచి దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో చేసిన స్కోర్ జెశ్వంత్. 36బల్ లొ 69 రన్ కొట్టారు.నరేష్ 26 బల్ 63 రన్.చింటూ రామ్. 7.2 ఓవర్ -0-50-5.స్టాలిన్ రాజ్ 7.2-1-38-5.క్రాంతి. 6-0-44-3.ఈ కార్యక్రమం లొ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎ వి కిరణ్ మరియు రచ్చ శ్రీనివాస్ గంగ వినోద్ టోర్నమెంట్ ఇంచార్జ్ రావులా సతీష్. ఆబోతుల కేతన్.తదితరులు పాల్గున్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..

- సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్..
- మార్కెట్ యాడ్ ఎదుట సిఐటియు ధర్నా..




**జనసముద్రం న్యూస్ మే 20 ఎల్కతుర్తి మండలం**

కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎలుకతుర్తి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ 11 సంవత్సరాల బిజెపి పాలనలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసేటువంటి విధంగా నరేంద్ర మోడీ పరిపాలన ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పెరిగే ధరలను నియంత్రించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను ఎక్కువగా మంజూరు చేయాలని, ఈ సందర్భంగా రమేష్ డిమాండ్ చేశారు రైతులకు కనీస మద్దతు ధర కల్పించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మోడీ విధానాలను నిరసిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రాకుల రమేష్ ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ మండల నాయకులు శనిగరం రాజయ్య రాజ్ కుమార్,ముదురుకుల యాదగిరి, సమ్మయ్య, రాజయ్య, సూర్య కిరణ్, కర్ణాకర్, రాజు, శ్రీకాంత్, అంబాల రాజు, స్వరూప నాతోపాటు కార్మికులు పాల్గొన్నారు

# మే 21 నుండి మంగంపేటలో శ్రీ వీరాంజనేయ స్వామి జయంత్యుత్సవాలు

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్,మే 20:** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పరిధిలోని మంగంపేట, పోలు బుచ్చయ్యగారి పల్లె గ్రామ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి జయంత్యుత్సవాలు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. భక్తుల సంకట నివారణార్థంగా ప్రతి సంవత్సరం స్వామి వారి జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ నవమి నుండి ఏకాదశి వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు కలిసి ఏర్పాట్లను పూర్తి చేశారు. జయంత్యుత్సవాల కార్యక్రమాలు ఇలా...మే 21, బుధవారం ఉదయం 4 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, సహస్రనామార్చన జరుగుతుంది. ఉదయం 6 గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 11:30 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కడప శంకరాపురం నకు చెందిన కీశే ముమ్మడి రామసుబ్బారెడ్డి కుమారుడు యం.వి. మహేంద్రారెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంకాలం 4 గంటలకు అష్టోత్తర పూజ, హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటుంది.మే 22, గురువారం పూజా కార్యక్రమాలు ఉదయం 4 గంటల నుంచే ప్రారంభమవుతాయి.



అనంతరం ఉదయం 6 గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. ఉభయదాతలు గా ముమ్మడి వెంకటకృష్ణారెడ్డి, రాజమోహన్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి లు వ్యవహరించరున్నారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమ ను తిరుపతి విక్టరీ బార్ రెస్టారెంట్స్ కు చెందిన పోతిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రత్యేక ఆకర్షణగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమును మన్నూరు మురళిమోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా నిర్వహించనున్నారు. రాత్రి 8 గంటల నుండి అన్నదానం కార్యక్రమం పోలు బుచ్చయ్యగారి పల్లె కు చెందిన ఎన్.నరసింహారెడ్డి (సందీప్ బోర్వెల్స్), కుటుంబం నిర్వహించనుంది. మే 23, శుక్రవారం ఉదయం 11 గంటల నుండి ముగింపు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అన్నదాతలుగా కడపకు చెందిన రమేష్ రెడ్డి కుటుంబం వ్యవహరించనుంది.ఈ మూడు రోజులపాటు జరగనున్న విశేష కార్యక్రమాల్లో యావత్ భక్తజన సమూహం పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు కోరుతున్నారు. స్థానికంగా భారీ ఏర్పాట్లు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టారు. "జై శ్రీ రామ!" అంటూ మార్మోగే మంగంపేట ఈ జయంత్యుత్సవాల్లో ఆలయ ప్రాంగణం "జై శ్రీ రామ!" నినాదాలతో మారుమోగనుంది. విశేష పూజలు, కల్యాణ మహోత్సవం, అన్నదానాలతో మంగంపేట గ్రామం భక్తిశ్రద్ధలతో కళకళలాడనుంది.

# దివంగత టిడిపి కార్యకర్త తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం



- **ఏపీ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం...**

**జనసముద్రంన్యూస్, మే 20, వెల్దుర్తి మండలం**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్య ని గత వైసీపీ నాయకులు నడి బజార్లో అతి కిరాతకంగా నరికి చంపారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అతని కుటుంబానికి అండగా నిలిచింది. మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోట చంద్రయ్య కుమారుడుని ఆదుకోని ఉన్నత చదువులు చదివించారు. ఇప్పుడు ఏపీ క్యాబినెట్ తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులు కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రేషన్ దుకాణాల ద్వారానే ఇక రేషన్ పంపిణీ

- **వీధి చివర గోతం పట్టుకుని ఉండనవసరం లేదు**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 20.** రేషన్ బియ్యం విషయంలో ఏపీ ప్రజలు పడుతున్న కష్టాలకు ప్రభుత్వం చెక్ పెట్టింది. జూన్ ఒకటి నుంచి రేషన్ దుకాణాల ద్వారానే బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు.ఈ మేరుక మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా జరుగుతున్న పంపిణీని నిలిపివేస్తారు.గతంలో ఇంటింటికి రేషన్ పేరుతో వాహనాల కొనుగోలు రేషన్ కార్డు దారుల ఇంటి వద్దకే రేషన్ చేరవేస్తామని చెప్పిన గత ప్రభుత్వం పెద్ద ఎత్తున వాహనాలను కొనుగోలు చేసింది. ఈ వాహనాకు 2021 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. మొత్తం 9,260 వాహనాలు రూ. 539 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. ఇందులో 60 శాతం సబ్సిడీగా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా %బాజ, బా, దీజ%, , మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా వీటిని అందించారు. ఇంటింటికి రేషన్ అందించే ఉద్దేశంతో ప్రారంపభించినా.. గతంలోలా .. ఓ వీధి చివర ఉంటే..అక్కడకు వెళ్లి లబ్దిదారులు బియ్యం తెచ్చుకోవాల్సి వచ్చేది. ప్రతి వీధికి ఎప్పుడో ఓ సారి వచ్చే వాహనాలు గతంలోలబ్దిదారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ దుకాణానికి వెళ్లి బియ్యం తెచ్చుకునేవారు. కానీ ఈ బండ్లు పెట్టిన తర్వాత వారు ఎప్పుడు వస్తే అప్పుడు సందు చివరికో వాళ్లు బండి పెట్టిన ప్రాంతానికో పరుగెత్తుకుంటూ వెళ్లారు. రేషన్ దుకాణమే కొన్ని కొన్నిసార్లు దగ్గరగా ఉంటుంది. ఈ ఎండీయూ వాహనాల వల్ల అటు ఆ వాహనాలు పెట్టుకున్న వారికి ఉపయోగం లేదు. తమకు గిట్టుబాటు కావడం లేదని వారు కూడా చాలా సార్లు ఆందోళనకు దిగారు. రేషన్ దుకాణదారులు కూడా పాత పద్దతిలో సేవలు చేయడానికి తాము సిద్దమేనని ప్రకటించారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు ఈ వాహనాలు కారణమయ్యాయని ఆరోపమలు అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదని 2024లో ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం మారిన తర్వాత, ఎండీయూ వాహనాల కొనసాగింపుపై సమీక్ష జరిగింది. ఇటీవల పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సేవలను కొనసాగించాలా వద్దా అనే దానిపై చర్చించారు. ఎండీయూ వాహనదారులు పౌర సరఫరా విభాగంలో అక్రమాలకు పాల్పడుతున్నారని కొందరు రేషన్ డీలర్లు ఆరోపిస్తున్నారు. ఈ వాహనాల వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 830 కోట్ల అదనపు ఖర్చు అవుతోంది. ఇవన్నీ ఆలోచించి.. రేషన్ దుకాణాల ద్వారానే ఇక రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఎండీయూ వాహనాలను ఎలా ఉపయోగిస్తారన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉందది. అయితే వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇంటికే రేషన్ పంపిస్తారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మహిళ ఓబినేని సుబ్బమ్మ

- **సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 20:** ఒంటిమిట్ట బిసి వర్గానికి చెందిన తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మకు సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించినకు వచ్చిన మంత్రులకు ఒంటిమిట్ట కు చెందిన తెదేపా సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఇతర టిడిపి ముఖ్య నాయకులు మహిళలు కలిసి వినతిపత్రం అందజేశారు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా పనిచేసిన బీసీ మహిళ అయినా ఓబినేని సుబ్బమ్మ అనే నాకు మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించాలని మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు మంత్రులు దీనిపై సానుకూలంగా స్పందించారు. సీనియర్ టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభివృద్ధి కోసం నిరంతరంగా శ్రమించిన మహిళా నాయకురాలికి న్యాయం చేయాలని టిడిపి పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. తాను పల్లెల్లో నుంచి ప్రజలతో నిత్యం మమేకమై పార్టీ విధానాలను ప్రజలమధ్యకు తీసుకెళ్లి, ఎన్నో విజయాల్లో ముఖ్యపాత్ర పోషించిన బీసీ మహిళ నాయకురాలు ఓబినేని సుబ్బమ్మ అని అన్నారు ఇప్పుడు గుర్తింపు రావాల్సిన సమయం వచ్చిందని నేతలు పేర్కొంటున్నారు.ఓబినేని సుబ్బమ్మ గత 15,



ఏళ్లుగా పార్టీ కార్యక్రమాలలో భాగస్వామిగా ఉంటూ, పార్టీకి బలమైన ఓటు బ్యాంకును సమీకరించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నిబద్ధత, ప్రజలలో నమ్మకం, పార్టీపై అంకితభావం టీడీపీ శ్రేణులకు స్ఫూర్తిదాయకంగా మారాయి.ఈ నేపథ్యంలో, ఓబినేని సుబ్బమ్మకు సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ పదవి ద్వారా ఆమె సేవలకు గౌరవం కలిగించడంతో పాటు, మార్కెట్ పరిపాలనలో సమర్థతను తీసుకురావచ్చని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని, నిబద్ధత గల నాయకులకు గుర్తింపు ఇస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత బలపరచాలని ఒంటిమిట్ట, సిద్ధవటం మండల నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా గర్భిణీలకు ఫ్రూట్స్, బ్రెడ్స్ అందజేత





**జనసముద్రంన్యూస్, మే 20, మాచర్ల**
సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కేక్ కట్ చేసి తనంతరం వృద్ధులకు, గర్భిణీలకు ఫ్రూట్స్, బ్రెడ్స్ అందజేయడం జరిగింది. అదేవిధంగా మెట్టు గోవింద రెడ్డి అనాధ ఆశ్రమంలో పిల్లలకి మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ షేక్ సైఫుల్లా, రవికుమార్, వాసు, హుస్సేన్, విజయ్, బంగారం, రామ్, లక్ష్మణ్, నరేంద్ర తదితరులు పాల్గొనటం జరిగింది.

# ఏఐటీయూ, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం







**జనసముద్రంన్యూస్, మే 20, నర్సరావుపేట**
ఎఐటియు.సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాంబాబు, ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని విడనాడాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో ఆదానీ, అంబానీలకి దేశ సంపదను దారా దత్తం చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్ముతుందని బడా పారిశ్రామిహేతులకు 16 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేశారని లేబర్ కోళ్లను రద్దు చేయాలని, పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కూలీలకు 200 వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్లతో వారు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు, శ్రీనివాసరెడ్డి, అంజియా ఏఐటీయూసీ ముప్పాళ్ళ కోటేశ్వరరావు, రామారావు నాయకులు డేవిడ్, సాంసంగ్, రాంబాబు, గౌస్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, యాకోబు, సిఐటియు జిల్లా నాయకులు గుంటూరు విజయ్ కుమార్, శివకుమారి, జి మల్లేశ్వరి , ఎస్కే సిలార్ ముగింపు పలికారు.

# రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గాలి

- **రహదారి భద్రతా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోండి**
- **జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 20.**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో సగటున నెలకు 50 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. అత్యవసరంగా ప్రమాదాల సంఖ్య 25 కి తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. 2023, 2024 సంవత్సరాలలో జిల్లాలో వరసగా 576, 612 రోడ్డు ప్రమాదాలు జరుగగా.. 2025 లో ఏప్రిల్ నాటికి 263 ప్రమాదాలు జరిగాయన్నారు. 2024 లో రోడ్డు ప్రమాదాలలో 380 మంది మరణించగా.. 2025లో నాలుగు నెలల కాలంలో 152 మరణాలు సంభవించాయన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం, మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ సమావేశం నిర్వహించారు. టూ వీలర్లు, భారీ వాహనాలు అత్యధిక ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్లపై నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# గోల్డ్ బాండ్ స్కీం 4 కేజీల 940 గ్రాములు బంగారం అందజేత

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 20**
ద్వారకాతిరుమల, ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చిన్న వెంకన్న స్వామి వారి హుండీలు ద్వారా వచ్చిన బంగారు మిశ్రమము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి కాలేశ్వరం మార్కెట్ విజయవాడ వారికి గోల్డ్ బాండ్ స్కీమ్ నిమిత్తం4 కేజీల950 గ్రాములు మంగళవారం ఉదయం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి డిప్యూటీ ఈవో పీ బాబురావు వి వి పల్లంరాజు జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ రాజమహేంద్రవరం మరియు కమిటీ సభ్యుల సమక్షంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ వారికి అప్పగించడమైనది.ఈ క్రమంలో ఆలయ ఏఈవో నటరాజ్, శ్రీనివాస్,సూపరింటెండెంట్ రమణ రాజు ఆలయం అధికారులు తదితరులు ఉన్నారు.



# రాజకీయాలకు మాత్రం నేతితో పెట్టిన సున్నుండలాగా వరికెపూడిశెల బాగా పని చేస్తుంది : పులిమెల రూబెన్

**జనసముద్రంన్యూస్, మే 20, వెల్దుర్తి**

పల్నాటి ప్రజల ఏడు దశాబ్దాల కలగా మిగిలిపోయిన వరికపూడిశెల సాగు,త్రాగు నీటి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పల్నాటి సీమ ప్రజానీకం గత 70 ఏళ్ళు గా పడ్డకష్టాలు ఎవరికీ తెలియనివికావు అని ఏపీ ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో ఇంకెన్ని కష్టాలు పడాలో కూడ తెలియదు. కనీసం త్రాగడానికి గుక్కెడు మంచి నీళ్ళైనా ఇవ్వండి అని అడుగుతుంటే ఆ గోడు కూడా ఎవరికీ వినిపించడం లేదు. రాజకీయాలకు మాత్రం నేతితో కలిపి పెట్టిన సున్నుండలాగ వరికపూడిశెల బాగా పనిచేస్తుంది అనుకోవడానికి సందేహం లేదనే అనుకోవాలి. ఎందుకంటే 1996 వ సం.మొదలుకొని నేటివరకు ముగ్గురు ముఖ్యమంత్రులకు ఎంతగానో ఉపయోగపడిన గొప్ప ప్రాజెక్ట్ వరికపూడిశెల. కోట సైదయ్య ని టీడీపీ కీ ఎంపీగా, రాజమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కీ ఎంపీ గా గెలిపించిన ఘనత వరికపూడిశెల స్వంతం. అన్ని రాజకీయ పార్టీల రాజకీయాలకు బ్రహ్మాస్త్రం లాగా పనిచేసింది. పల్నాడు జిల్లా లో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానాలకు అభ్యర్థుల గెలుపు, ఓటములను నిర్దేశించే స్థాయికి ఎదిగిన వరికపూడిశెల సాగు నీటి ప్రాజెక్టు గణనీయమైన స్థానం సంపాదించింది అనడం



లో సందేహం లేదు. ఇది పల్నాటి ప్రజల పోరాటఫలితమే. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతామని చెప్పకుండా ఆయా నియోజక వర్గాలలో ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి. అంతే కాకుండా శాసనసభకు పోటీచేయలేని పరిస్థితి కూడ ఏర్పడింది. ఇది ముమ్మాటికీ పలనాటి ప్రజలవిజయం. ముందు ప్రభుత్వాల లాగానే గత ప్రభుత్వం కూడ ఉట్టిమాటలతో కాలం వెళ్ళబుచ్చి ఉత్తుత్తి శంకుస్థాపన చేసి ప్రజలను నమ్మబలికే ప్రయత్నం చేసినప్పటికీ అవేమి ప్రజలు పట్టించుకోలేదు. మాచర్ల నియోజకవర్గ గత శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చెయ్యలేకపోతే రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. ఇంకో అడుగు ముందుకేసి రైతుల పోలాలలో కాలువలు కూడ తీయించారు. అందుకోసం చాలా కష్టపడ్డారు కూడ. దురదృష్టం ఏమిటంటే పాపం అది ఆయాన చేతిలో పని కాదుగదా. ఎప్పుడు విజయం ఒకరినే వరిస్తుంది అనుకుంటే పొరపాటే. కూటమిగా ఏర్పడి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూడా ఎన్నికలకు ముందు తాను గెలిస్తే వరికపూడిశెల ప్రొజాక్ట్ పూర్తి చేస్తాను అని చెప్పారు. బ్రహ్మానందరెడ్డి మాటలో మాటగా వినుకొండ నియోజకవర్గ శాసనసభకు పోటీచేసిన జీ.వి ఆంజినేయులు మరియు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అందరూ ఒకేమాట మాట్లాడటంతో వరికపూడిశెల వారికి విజయం సాధించి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచినా ఆ ప్రాజెక్ట్ ఊసే లేదు అనుకుంటున్న సమయంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రెస్ మీట్ లో వరికపూడిశెల ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించడం సంతోషించదగ్గ విషయం. గత ప్రభుత్వం గురించి పదే పదే మాట్లాడుకోవడం కంటే ప్రస్తుత ప్రభుత్వం పలనాటి ప్రజల చిరకాల స్వప్నమైన వరికపూడిశెల నిర్మాణం పై దృష్టి సరించాలని మాచర్ల శాసన సభ్యులు జులకంటి బ్రహ్మానందరెడ్డి ని, వినుకొండ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ ఛీఫ్ విప్ అయిన జీ.వి.ఆంజనేయులు ని మరియు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు కృష్ణదేవరాయలు ని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గా కోరుచున్నానని అని రూబెన్ అన్నారు.

## కాకాని తరుణ్ నాయకత్వంలో విజయవాడలోని ఎంజి రోడ్ లో హనుమాన్ శోభాయాత్ర అవగాహన డ్రైవ్...మే 22న సాయంత్రం 4 :30 ని"లకు భారీ బైక్ ర్యాలీ



**20-05-2025: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఈరోజు, 20.05.2022న, బిజెపి నాయకులు డాక్టర్ తరుణ్ కాకాని నాయకత్వంలో, విజయవాడలోని ఎంజి రోడ్డులో హనుమాన్ శోభా యాత్ర అవగాహన డ్రైవ్ జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా, మే 22న సాయంత్రం 4:30 గంటలకు విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కాకాని ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బిఆర్టిఎస్ రోడ్డు నుండి హనుమాన్ నగర్, మిల్క్ ఫ్యాక్టరీ జంక్షన్ వరకు డిజెతో పాటు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. హిందువులందరూ బైక్ ర్యాలీలో పాల్గొని హిందూ మతానికి తమ సంఘీభావం తెలియజేయాలని కోరారు. బిజెపి ఎన్టిఆర్ జిల్లా నాయకులు మరియు కేడర్ అందరూ ర్యాలీలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని ఎన్టిఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి క్యాడర్ బైక్ స్టిక్కర్లు మరియు ఆటో, కార్ స్టిక్కర్లు, బ్యానర్లు, జెండాలను పంపిణీ చేశారు. ఈ డ్రైవ్‌లో ఎన్టీఆర్ జిల్లా (గ్రామీణ) బిజెపి నాయకులు తొర్లికొండ సీతారామయ్య, చిరుమామిళ్ల శ్రీనివాస్, కామేశ్వరరావు, గుణదల మండల అధ్యక్షుడు పవన్ కుమార్, వర ప్రసాద్, డాక్టర్ తరుణ్ కాకానితో కలిసి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నీతినిబంధనకు క్రమశిక్షణకు మారుపేరు ఎమ్మెల్యే మద్దిపాటి



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 20**

ద్వారకాతిరుమల, రాష్ట్ర అభివృద్ధి ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ నీతి నిబంధనకు క్రమశిక్షణకు మారుపేరని ఆయన పేర్కొన్నారు.ఆదివారం ఉదయం తిమ్మాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయము వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో హెచ్.పీ బంక్ వద్ద వి కన్వర్షన్ హాల్ కి తరలివచ్చారు.తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ అధ్యక్షతన మహానాడు పండుగ వాతావరణం లో నిర్వహించారు. మనీ మహానాడు సభలో ఎమ్మెల్యే మద్దిపాటి ప్రసంగిస్తూ మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత హార్దిక పరిపుష్టి సాధించే దిశగా ప్రోత్సహించింది చంద్రబాబు నాయుడు అంటూ ఆనందం వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు,మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి ఏపూరి దాలయ్య,మాజీ జడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి చౌదరి, పాకలపాటి గాంధీ, జడ్పిటిసి శ్యామ్యులు, ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,దేవరపల్లి హేమంత్,నాదెళ్ల సురేందర్, ఇమ్మడి రత్నాజీ,మట్టపర్తి రూపేష్ కుమార్, బోట్ల సాయి,ఏపూరి కిషోర్,ఘంట శ్రీను,ఆచంట సత్యనారాయణ,నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఆదివాసీ కొండ దొరల సంఘం.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్, తేది 20**

అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా 6వ,రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమాని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాస్ పూలమాలల వేసి ప్రారంభించి అధ్యక్షత వహించారు.ఈ రిలే నిరాహార దీక్షలు సందర్భంగా ఆదివాసీ కొండ దొరల సంఘం అధ్యక్షులు దూసరి హరిబాబు మాట్లాడుతూ...2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి 100% స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్స్ విడుదల చేయాలని,తక్షణమే (టిఏసి)ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని,జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని,29 శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఆదివాసీలే ఈ భూమికి భూమి పుత్రులు మరియు భారతదేశానికి ఆదివాసీలే తొలి స్వాతంత్ర్య సమరయోధులు అన్నారు.వారి పోరాటాలు ప్రాణ త్యాగాలు ఫలితంగా నేడు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం



పేరా -4 ప్రకారం (టిఎసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించుకోవచ్చు అన్నారు.కావున ఆంధ్రప్రదేశ్ ఆదివాసి శాసనసభ్యులందరు ఆదివాసీ నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం కోసం తీర్మానం చేసి గవర్నర్ కి పంపించి అక్కడ నుండి రాష్ట్రపతి ఆమోదం కోసం తక్షణమే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోడియం పండు దొర,చవలం శుభకృష్ణ దొర,పండా పవన్ కుమార్ దొర,మడకం వరప్రసాద్ దొర,ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,కారం రామన్న దొర,కారం చిన్ని కృష్ణ,బోరగ పొట్టిదొర,బలిజ చిన్నారెడ్డి,కత్తుల రత్న కుమారి, కుంజం అగ్గిదొర, పరదా వెంకన్నదొర,మడకం లచ్చన్న దొర బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, సోళ్ళ రామిరెడ్డి, సిరుగుడు జగ్గారావు,పచ్చుకూరి అర్జునుడు,పచ్చుకూరి సాయి,టెంకి శ్రీను,శత్రుచర్ల జగన్,దూసరి ప్రసాద్,మన్నేపల్లి కనకారావు,మూలపర్తి ఈశ్వర్,కొట్టుం బన్ను,మేక సత్తిబాబు,దూసరి రమేష్,ఎస్.రవి,ఆయిల్ రాజు,శారపు నాగేశ్వరరావు,అందాల రత్నారెడ్డి, కారం చిన్ని కృష్ణ మరియు మహిళలు పచ్చుకూరి కృష్ణవేణి,మన్నేపల్లి సత్య,కుచల వెంకటలక్ష్మి,యలగాడ సూర్యకాంతం,ఈరేటి పోచమ్మ,సాపిరెడ్డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పతకాల వేటలో దూసుకుపోవాలి..!



● **వెయిట్ లిఫ్టర్ నీలం రాజుకు ఆర్థిక సహాయం..!**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 20.**

వేదిక స్వదేశమైనా,, విదేశమైనా క్రీడా పోటీల్లో దూసుకుపోవాలని నియోజకవర్గ క్రీడాకారులకు మాచర్ల శాసనసభ్యులు జూలకట్టి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చిన మేరకు జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ కొమెర నీలం రాజు కు రూ. లక్ష, 61 వేల 200 నగదును అందజేశారు. అనంతరం క్రీడాకారులు వెయిట్ లిఫ్టర్స్ సాధించిన పతకాలను ఎమ్మెల్యే కు చూపించగా... వారిని ఆయన అభినందించారు. ఈ ఏడాది జనవరి 31 న ఉత్తరాఖండ్ లో 67 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో నీలం రాజు గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో నీలం రాజును ఎమ్మెల్యే జూలకంటి ఘనంగా సన్మానించి.., భవిష్యత్తు పోటీలకు ఏ అవసరం ఉన్న అన్ని విధాలకు సహకరిస్తారని హామీ ఇచ్చారు. వెయిట్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేసుకోవడానికి ఒలంపిక్ వెయిట్ లిఫ్టింగ్ బార్ బేరింగ్ సెట్ లిఫ్టింగ్ వెయిట్స్ కావాలని ఎమ్మెల్యే ను నీలంరాజు కోరడం జరిగింది. ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు నగదును అందజేశారు జూలకంటి. ఈ కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, హనుమాన్ జిమ్ నిర్వాహకులు ఆది విష్ణు యాదవ్, వెయిట్ లిఫ్టర్స్ మంజుల అశోక్, కందుకూరి హేమావతి, అప్పల మల్లికార్జునరావు, రాకేష్ రణధీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం ప్రాథమిక మానవ హక్కు



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 20**

ద్వారకాతిరుమల, స్థానిక 2 సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఉదయం కిషోరి వికాసం 2.0 వేసవి సెలవుల కార్యక్రమాలలో భాగంగా కిషోరి బాలికలకు ద్వారకాతిరుమల సెక్టార్ లో సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ మన సమాజంలోని కుటుంబంలోనూ, పాఠశాలల్లోనూ పనిచేసే ప్రదేశాలలో అమ్మాయిల కంటే అబ్బాయిలకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుంది అన్నారు. దీనివల్ల జీవన ప్రగతి లేకపోవడం పురోగతి లేకపోవడం, అంతేకాకుండా మహిళలకు మానసిక మరియు శారీరక రుగ్మతలు వంటివి జరుగుతున్నాయి అని తెలియజేశారు.కనుక బాలికలు లేదా మహిళలు తమకి ఉన్న హక్కులను, బాధ్యతలను తెలుసుకొని అందుబాటులో ఉన్న అవకాశాలను తనకున్న శక్తి యుక్తులను సమగ్రంగా ఆవిష్కరించుకుని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.జి ఎం ఎస్ కె లక్ష్మీ సుజన మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు గురించి వివరించారు. లింగ సమానత్వం ప్రాథమిక మానవ హక్కు మాత్రమే కాదు శాంతియుత సంపన్నమైన మరియు స్థిరమైన ప్రపంచానికి అవసరమైన పునాది అని చెప్పారు. ముదితల్ నేర్వని విద్య కలదే ముద్దార నేర్పించగన్.. అనగా బాలికలకు , మహిళలకు ఆసక్తి ఉన్న అన్ని రంగాలలో గనుక శిక్షణ ఇస్తే లేదా ప్రోత్సహిస్తే అనగా విద్య, వైద్య, పరిశోధన ,సైన్సు ,రక్షణ,క్రీడల, మరియు రాజకీయ వంటి అన్ని రంగాలలో రాణిస్తారు.నాయకత్వ లక్షణాలు కూడా మెరుగుపడతాయి. కనుక కిషోరీ బాలికలు చిన్న వయసు నుండే వారి యొక్క లక్ష్యాలు నిర్దేశించుకుని పట్టుదలగా వాటిని సాధించాలని చెప్పడం జరిగింది.అంతేకాకుండా సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు కూడా లభిస్తుంది. కుటుంబానికి కూడా పరిపూర్ణ సహాయ సహకారాలు అందించ గలుగుతారు అని సుజన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ రేణమ్మ, డ్వాక్రా సీఏ గంగారత్నం, కిషోర్ బాలికలు మహిళలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి శ్రీరామ రక్ష సీఎం రిలీఫ్ ఫండ్..!

● **ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానందరెడ్డి.**



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 20.**

ఆపదలో ఉన్నవారికి శ్రీరామ రక్షలా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపకరిస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న 34 మంది లబ్ధిదారులకు రూ. 39 లక్షలు 93 వేల 320 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి.., ఆసుపత్రి బిల్లులు కట్టలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వారి కుటుంబాలకు ఎంతగానో సహాయపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పదోవ తరగతి ఉత్తమ ప్రతిభ కను పరిచిన తేజస్వినికొట్టేటికి ఘన సన్మానం.



**జిల్లా ఇంచార్జి, జన సముద్రం న్యూస్ తేది 20**

చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ. పనసలపాడు గ్రామనికి చెందిన. కొట్టికి రాధాకృష్ణ మూడోవ వ కుమార్తె గిరిజన బిడ్డ రాష్ట్ర ఎస్టీ విభాగంలొ మూడోవ ర్యాంక్ సాధించి గిరిజన ప్రాంతంలో చదువుకోడానికి పిల్లలకు ముందుండి నడిపించే తల్లిదండ్రులు ఉన్నారని, నిరోపించింది. చదువుకోడానికి పిల్లలు కూడా శ్రద్ధ చూపిస్తారని నిదర్శనంగా నిలిచినటువంటి తేజస్విని కృతజ్ఞతలు భవిష్యత్తులో మంచి ఆఫీసర్,కా వాలని కోరడం జరిగింది. సాయ శక్తులు, ఉన్న త విద్య అభ్యచించాలని ఉందని తెలియపరచడం జరిగింది. ఈ ప్రభుత్వం ఇలాంటి వారికీ ఇప్పటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు గిరిజన ప్రాంత మహిళా తల్లులకు యువతకు సహాయ, సహా కారాలు అందించి. గిరిజన ప్రజలు ఐఏఎస్ ఐపీఎస్ లు గా ఎదిగే వరకు, ప్రోత్సాహంతో కూడిన కృషి చేస్తారని ఈ సందర్భంగా మోరి రవి వై. సి. పి. సీనియర్ నాయకులు మరియు చిల్డ్రన్స్ అండ్ ఉమెన్ రైట్స్అల్లూరి సీతారామరాజు జిల్లా కో కన్వీనర్ కోరడమైనది.

# బండసోమరంలో రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణం

## అమ్మవారికి ఘనంగా బోనాలు..మొక్కులు చెల్లింపు

యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.20) జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం బండసోమారం గ్రామంలో మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.
గ్రామంలోని మహిళలందరూ పెద్దఎత్తున బోనాలు ఏర్పాటుచేసిఎల్లమ్మతల్లికి సమర్పించడం జరిగింది. కళ్యాణ అనంతరం అమ్మవారికి వడి బియ్యం పోయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు.
దీనితో గ్రామంలో సందడి వాతావరణంతో పాటు కుటుంబాలలో బంధు మిత్రులతో ఆనంద కోలాహలంగా నెలకొంది.






ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావి సుమలత వెంకటరెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్లు నానం పద్మ కృష్ణ,రావి శ్రీహితి రాజేందర్ రెడ్డి,కాటిక అనుజారాణి జంగయ్య,సురపంగ మాధవి ఐలయ్య,రాజు,గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాట రాజు,బురుగు లక్ష్మారెడ్డి,నల్లమాసు అశోక్, రాజు,శివరాజు,స్వరూప స్వామి,భాస్కర్, మజ్జిగ లక్ష్మీ కిష్టయ్య,దంతూరి శ్రీనివాస్,బురుగు భగవంతు రెడ్డి , సొల్లేటి కిష్టయ్యా,తుమ్మల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మణుగూరు మండల కమిటీ ఎన్నిక










జనసముద్రం న్యూస్, మణుగూరు, మే 20. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరులోని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి, బుర్ర సోమేశ్వర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గురజాల గోపి, మణుగూరు మండల అన్ని బీసీ కులాల సమక్షంలో, మణుగూరు బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అన్ని బీసీ కులాల సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మణుగూరు మండలం ముఖ్య సలహాదారులుగా, జీవి, మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు ఏ ఎం చారి,మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వీరంకి వెంకట్రావు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా, పెనుగొండ సాంబశివరావు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారిగా. పొదిల వీరబాబు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా. నాగారపు సతీష్ కుమార్, పినపాక నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా పి రవికుమార్ తో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అనేక పోరాటాలు కృషి ఫలితంతో కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని దానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి కూడా ఎంతో ఉందన్నారు. బీసీలంతా ఏకమవుదాం అనే నినాదంతో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మరియు జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో నియోజకవర్గ ,మండల కమిటీలు , రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లా కమిటీ, మండలంలో ఉన్న అన్ని బీసీ కులాల వారి సమక్షంలో ఈ కమిటీలను ఏర్పరచుకోవడం జరిగిందని తెలియజేశారు.నేటి నుండి మణుగూరు మండలంలో బీసీలను ఏకం చేస్తూ బీసీ సమస్యలపై అనునిత్యం పోరాడాలని సమస్యల పరిష్కారం కొరకు పని చేయాలని, మణుగూరు మండలంలో బీసీ సంక్షేమ సంఘం దినదిన అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గురజాల గోపి మాట్లాడుతూ జిల్లా కమిటీ ప్రతి ఒక్క నియోజకవర్గ , మండల కమిటీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ మండల కమిటీలు, పంచాయతీ, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి బీసీలంతా ఏకం అవ్వాలని బీసీల ఐక్యత చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ గోవర్ధన్, ఎస్ .సునీత, పి రవి ,ఆర్ అంజయ్య, జగ్గారపు చంద్రశేఖర్,సిహెచ్ రామసుబ్రహ్మణ్యం, మణుగూరు మండల బీసీ కులాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్
కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 21

- మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
- జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంకలెక్టరేట్‌కాన్ఫరెన్స్‌హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు,వివిధవసతిగృహాలనుసందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు



చేసిపెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.
- విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సినబాధ్యతఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.
- ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.
- ఈకార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్‌సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్లు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,సిఐలురాము,బాబా,పుల్లయ్యపాల్గొన్నారు

# భూ భారతి చట్టం 2025 భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**
**-తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:**
**- భీమారంలో బహిరంగ సభ,**

జనసముద్రం న్యూస్ భీమారం మే 21:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 పై ప్రజలకు అవగాహన కోసం పైలట్ ప్రాజెక్టు మండలం గా ఎంపికైన భీమారం మండల కేంద్రంలో మంగళవారం రోజు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది, బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరయ్యారు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ
భూభారతి చట్టంతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గత బి





ఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి అనే చట్టాన్ని చేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తెచ్చినట్టు తద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నట్టు తెలిపారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో భీమారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులో నిర్వహించినట్టు, రెవెన్యూ సదస్సులలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు,
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్) వేణుగోపాలరావు, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మాజీ



ఎమ్మెల్సీ పురాణం సతీష్, మంచిర్యాల డిసిపి భాస్కర్, కె.వి ప్రతాప్, మంచిర్యాల జిల్లా జాయింట్ (రెవెన్యూ) కలెక్టర్ మోతిలాల్, ఆర్డిఓ గూడూరి శ్రీనివాసరావు, తహసిల్దార్ ఎం సదానందం, జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, గద్దె రాంరెడ్డి, పోడేటి రవి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# సొంత నిధులతో ధ్వజస్తంభం మరియు ప్రహరీ గోడ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 21

కూకట్పల్లి పరిధిలో బాలానగర్ ఓల్డ్ విలేజ్ లో ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి సందర్శించారు, అనంతరం భక్తులు మరియు స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రహారి గోడ మరియు ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలనీ కోరడం తో యం.ఎల్.ఎ మాట్లాడుతూ సొంత నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, ఎలిజాల యాదగిరి, దేవాలయము కమిటీ సభ్యులు, ఖాజా, బాబా, మహిళా నాయకులూ కవిత, సుజాతగౌడ్, భారతి, రేణుక, సులోచన తదితరులు పాల్గొన్నారు



# వెంకిర్యాల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు డబ్బికార్ రాజేశ్వర్ కు మాతృవియోగం

## -పరామర్శించిన డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.21) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డబ్బికార్ రాజేశ్వర్ మాతృమూర్తి డబ్బికార్ లక్ష్మీబాయి మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం రోజున తెలంగాణ షిప్స్ మరియు గొట్స్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ డా.దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ,యాకరీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి సందర్భంగా కేక్ కటింగ్


మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 21

మహబూబాబాద్ జిల్లా. భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్ లో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, బాధితులు భరోసా సెంటర్ కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు మరియు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం ని అందించడం జరుగుతుందని తెలిపారు.



మూడవ వార్షికోత్సవం సందర్భముగా, భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30,000 రూపాయలు ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా ఎస్సై ని మరియు భరోసా స్టాఫ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు ఎస్బిఐ సిఐ , ఎస్సై చంద్రమౌళి ,టౌన్ సీఐ దేవేందర్ రూరల్ సీఐ సర్వయ్య , రూరల్ ఎస్సై దీపికా భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ ,షీ టీం ఎస్సై సునంద మరియు బి డబ్ల్యు ఓ ధనమ్మ సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి గారు, భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి మరియు షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కూకట్పల్లి నియోజకవర్గ సమస్యలపై కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తొ భేటీ



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 21

కూకట్పల్లి నియోజకవర్గం వివిధ సమస్యల పైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ పూడిక తీత పనులు వెంటనే చేపట్టి వరద ముంపు ప్రాంతాలను నుండి ప్రజలను రక్షించాలని జెడ్సీని కోరారు. గత సంవత్సరం కూడా అధిక వర్షాలు వరదలు మూలంగా నాలాల విస్తరణ చేపట్టని కారణంగా అల్లాపూర్ బాలానగర్ పరిసర ప్రాంతాలన్నీ వరద పోటెత్తి ప్రజలు చాలా ఇబ్బందులు గురయ్యారని జెడ్ సి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం అలా కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు అదేవిధంగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూకట్పల్లి ఒకటనీ దీన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టి ట్రాఫిక్ రద్దీనీ క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు ఆయా పనుల అభివృద్ధికి నిధుల కేటాయింపు విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో చర్చి సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య కూడా ఉన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 మే

తేదీ: 20-05-2025 రోజున ఫిర్యాది అయిన దేవి నర్సింగ్ లాల్ తండ్రి: హరిలాల్ వయసు: 60 గ్రామం: జమ్మికుంట అను అతడు గత 15 సంవత్సరాల నుండి రైల్వే ఉద్యోగం చేస్తూ జమ్మికుంటలో నివాసం ఉంటున్నాడు.
తనకి ఇద్దరు అమ్మాయిలు సంతానం కలరని అందులో తన చిన్న కూతురు అయిన దేవి చందన తండ్రి: నర్సింగ్ లాల్ వయసు: 25 అను ఆమె జమ్మికుంట లోని సాయిరాం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుండగా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అవ్వగా తేదీ: 19- 5- 2025 రోజున తనకి పరీక్ష ఉన్నదని ఇంట్లో చెప్పి కాలేజీ వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో తన బంధువులకి, స్నేహితులకి ఫోన్లు చేయగా ఆచూకీ దొరకలేదని దరఖాస్తు ఇవ్వగా జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. యస్. రామకృష్ణ తెలిపారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

## లంబాడ జేఏసీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేతవత్ రాందాస్ నాయక్


ఖానాపూర్ నియోజకవర్గ జనసముద్రం న్యూస్ మే 21

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎన్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన చహాన్ రవీందర్ దంపతుల కుమార్తె ప్రియాంక వివాహ శుభకార్యానికి అదిలాబాద్ జిల్లా మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు జగన్ ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ నాయక్ శ్రీరామ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో రాథోడ్ నారాయణ నాయక్, ఆదే ,దన్ లాల్ , రాథోడ్ ప్రశురాం నాయక్, గ్రామస్తులు రాథోడ్ లాల్ సింగ్. జాదవ్ గణేష్ మహారాజ్ . తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# నూతన సిఐ ని సన్మానించిన ఎం ఎం గ్రూప్ చైర్మన్ మురికి మహేష్

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతా ...సిఐ రామకృష్ణ గౌడ్



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే .21**

జమ్మికుంట పట్టణ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ గౌడ్ ను మంగళవారం రోజున జమ్మికుంట పట్టణానికి చెందిన ఎం ఎం గ్రూప్ చైర్మన్ మురికి మహేష్జమ్మికుంటపోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న పలు సమస్యలపై నూతన సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు సానుకూలంగా స్పందించిన సీఐ తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

# గొల్ల కురుమలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## జి ఎం పియస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి పయ్యావుల మల్లయ్య బొల్లం అశోక్




**మహబూబాబాద్ జిల్లా,జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే.21:**

ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పశు సంవర్తక శాఖకు సరిపోను నిధులను కేటాయించి గొర్రెల మేకలకు తగినన్ని మందులు సరఫరా చేయాలని పశు సంవర్తక శాఖ రాష్ట్ర మంత్రిని నియమించాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సొసైటీ అధ్యక్షులు రాదారపు కొమురయ్య అధ్యక్షతన పెద్ద ఎల్లాపురం గ్రామాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి ఎం పి యస్ జిల్లా అధ్యక్ష.కర్యదరర్సులు పయ్యావుల మల్లయ్య బొల్లం అశోక్ లు పాల్గొని నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది.జి ఎం పి యస్ నూతన కమిటీ సభ్యులు.మండల అధ్యక్షులు గా జున్ను అశోక్.కార్యదర్శి గాడుదుల అశోక్ గౌరవ అధ్యక్షులుగా బొల్ల బోయిన కొమురయ్య ఉపాధ్యక్షులుగా బొల్ల బోయిన సుధాకర్.కొమ్ము సారంగం.సహాయ కార్యదర్శి లుగా యాసల్ల వినేష్. వంగ పండ్ల సతీష్.కోశాధికారి.నూకల రవీందర్.సోషల్ మీడియా కన్వీనర్ గా జక్కుల కార్తీక్.లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన నూతన కమిటీ కి జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 50 కేజీల బియ్యం బ్యాగుల అందజేసిన పి సి ఆర్ ఫౌండేషన్ సభ్యులు

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ మే 21**

జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమ్మల నర్సయ్యది నిరుపేద కుటుంబం వారి కుమార్తె వివాహానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసిన పిసిఆర్ ఫౌండేషన్ సభ్యులు నరసయ్య కుమార్తె వివాహానికి తమ వంతు సహాయంగా వివాహానికి 50 కేజీల రైస్ బ్యాగు అందజేశారు.నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకొని మంగళవారం పీ సీ ఆర్ ఫౌండెషన్ ఆధ్వర్యం లో వారి ఇంటికి వెళ్లి రెండు బియ్యం బ్యాగులను ఫౌండేషన్ వ్యవస్థపకులు ముదుగు ప్రవీణ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు



రాగుల శంకర్, ప్రశాంత్, కుమార్, కృష్ణ, రెడ్డి, ప్రవీణ్, దాసు,తదితరులు పాల్గొన్నారు.

# శంకరన్న జన్మదినోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 21**

మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ నందు దాదాపు 500 మంది నిరుపేదలకు మహ్మద్ ఫరీద్ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మానుకోట ప్రజలకు గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న శంకరన్న పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.

శంకర్ అన్న మానుకోట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, ప్రజల అభ్యున్నతి కోసం తన సంకల్పం ఇంకా జన హృదయాల్లో నిలిచి ఉంది కాబట్టే ప్రజలు ఇప్పటికీ తనను తను చేసిన మంచి కార్యక్రమాలను గుర్తుపెట్టుకుని ఆయనను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

# జాన్సన్ నాయక్ పై కేసు నమోదు చేయడం సరికాదు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 21**

బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు జాన్సన్ నాయక్ పై ఉట్నూర్ పోలీసులు కేసు నమోదు చేయడం సరి కాదని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెవంతరావు బిఆర్ఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. జాన్సన్ నాయక్ పై కేసునుఖండిస్తూమంగళవారం ఉట్నూరు మండలంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల పై కేసులు



నమోదు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# అటవీ ప్రాంతంలో వృద్ధురాలి మృతి

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 21 మెదక్ జిల్లా**

అటవీ ప్రాంతంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం సూరారంలో చోటుచేసుకుంది. ఎస్సై నారాయణ గౌడ్ కథనం ప్రకారం రాజాక్ పల్లికి చెందిన బాలమల్లవ్వ మార్చి 10తేదీన చిన్నశంకరంపేట మండలం బాగిర్తిపల్లిలోని బీరప్ప జాతరకు వచ్చింది. 13వ తేదీన బాల మల్లవ్వ గుడికి వెళుతున్నానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో ఆమె కుమారుడు శ్రీరామ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మంగళవారం అటవీ ప్రాంతానికి వెళ్లిన వారికి గుర్తు తెలియని మహిళా మృతదేహం కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పరిశీలించి బాలమల్లవ్వ కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు వచ్చి మృతదేహంపై ఉన్న నగలు, బట్టలను గుర్తించి బాల బాలమల్లవ్వదిగా నిర్ధారించారు. మృతదేహం కుళ్ళిపోవడంతో సంఘటన స్థలంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.బాల మల్లవ్వ అటవీ ప్రాంతానికి ఎలా వచ్చింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్ట్







**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.21)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**

రంగారెడ్డి డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.దశరథ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రోజున విశ్వసనీయసమాచారంమేరకుజిల్లాసూపరింటెండెంట్ నవీన్ కుమార్ ఆదేశాల మేరకు మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుందం రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు నమోదు చేయడమైనది దాని యొక్క వివరాలు:తేదీ:19.05.2025 రోజున 07:00 రాత్రి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్ మరియు స్టాఫ్,ఘట్కేసర్ స్టేషన్ పరిధిలో సోదాలు జరపగా,స్థలం: ఫారెస్ట్ దగ్గర,ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్-9,ఘట్కేసర్ టోల్ ప్లాజా , ఘట్కేసర్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గల స్థలంలో కర్ణాటక కు చెందిన ఒక కారు చూడగ అందులో (5) వ్యక్తులు గల కారును పరిశీలించగా,రిజిస్ట్రేషన్ నెంబర్:కె ఏ 39 ఎం 2162 (మారుతి విటారా బ్రీజా రెడ్ కలర్ కార్),అందులో గల వ్యక్తుల వివరాలు

అడగగా:ఏ1)గోవింద్ తపస్లే తండ్రి జనార్ధన్ వయస్సు 36 సంవత్సరాలు (గ్రామం:ఇంటి నెం.1-10,షంషేర్ పూర్ వాడి,బల్కి,(వీ టి సి) జైగాన్ బీదర్ డిస్టిక్ కర్ణాటక-585328, ఏ2) గజానంద్ తండ్రి దేవిదాస్ వయస్సు 21 గ్రామం షంషేర్ పూర్ వాడి,బల్కి (వీ టి సి) జైగాన్,బీదర్ జిల్లా, కర్ణాటక-585328, ఏ3) పవన్ తండ్రి రాజకుమార్ వయస్సు 25, షంషేర్ పూర్ వాడి బల్కి(వీటీసీ) జైగాన్,బీదర్ జిల్లా,కర్ణాటక-585328,ఏ4) ఆకాష్ తండ్రి రవీంద్ర వయసు 32 గ్రామం షంషేర్ పూర్ వాడి,బల్కి (విటిసి),జైగాన్,బీదర్జిల్లాకర్ణాటక-585328,ఏ5)తో రాహుల్ తండ్రి అశోక్ వయస్సు 31 గ్రామం:ఇంటి నెం.22365,అంబేద్కర్‌నగర్,అదిలాబాద్,తెలంగాణ-504001.అని వివరాలు తెలిపినారు. మరియు కార్ ను తనిఖీ చేయగా ఒక నిండుగా బ్రౌన్ కలర్ టేప్ తో చుట్టిన గంజాయి బండిల్స్ కారు డిక్కీలో ఉన్నాయి.

ఒక్కొక్క బండిలు తూకం వేయగా సుమారుగా (2) కిలోల వరకు ఎండు గంజాయి ఉన్నది.మొత్తం (29) బండిల్స్ ఉన్నాయి.మొత్తాని తూకం వేయగా (58.88) కిలోల ఎండు గంజాయి ఉన్నది.పైన పేర్కొన్న ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారించగా అందరూ కలిసి బీదర్ నుండి గజపతి జిల్లా,ఒడిస్సా రాష్ట్రంలో గల సుమన్ జాన్ని వద్ద వెళ్లి అక్కడ ఎండు గంజాయిను ఒక్కొక్క కిలో ను రూ.1900/- రూపాయలకు కొనుగోలు చేసి కారులో పెట్టుకొని భద్రాచలం,సూర్యాపేట,పంతంగి టోల్గేట్ ద్వారా ఓ ఆర్ ఆర్ మీదుగా ఘట్కేసర్ టోల్గేట్,పరిసర ప్రాంతంలో ఎండు గంజాయిను రవాణా చేస్తున్నట్లు తెలిపినారు5వ వ్యక్తి రాహుల్ ను విచారించగా పూణేలో నివాసం ఉంటున్న అభిషేక్ అనే వ్యక్తి నిందితులైన ఏ1 నుండి ఏ4 ల గ్రామానికి చెందిన వ్యక్తి,ఈ నలుగురిని (రాహుల్) కి ఫోన్ ద్వారా పరిచేయంచేయగా,ఫోన్ ద్వారా మాట్లాడుకొని ఎండు గంజాయి కొనడానికి ఇక్కడికి వచ్చినట్లు,కిలో ఎండుగంజాయిరూ.5000/- కొనుగోలు చేయడానికి అంగీకారం కుదిరంచుకొని,సెల్ఫ్ డ్రైవ్ కార్ లో తీసుకొని ఎండు గంజాయిను ఆదిలాబాద్,తెలంగాణ వెళ్లడానికి మాట్లాడుకున్నాడు.

సీజ్ చేసిన వస్తువులు:1.(58.88) కిలోలు ఎండు గంజాయి (విలువ రూ.23,55,200/-),2.ఒక కారు మారుతి విటారా బ్రీజా రెడ్ కలర్ కార్ రిజిస్ట్రేషన్ నెంబర్:కేఏ39ఎం2162 (విలువ రూ.5,00,000/-),3.(05)మొబైల్ ఫోన్లు (విలువ రూ.50,000/-) మొత్తం వీటి విలువ రూ.29,05,200/-. అరెస్ట్ అయిన నిందితులు:1. గోవింద్ తప్సుల్ ఆర్/ఓ బీదర్ కర్ణాటక (అరెస్టెడ్),2.గజనాంద్ ఆర్/ఓ బీదర్ కర్ణాటక(అరెస్టెడ్),3. పవన్ ఆర్/ఓ బీదర్,కర్ణాటక,4. ఆకాష్ ఆర్ ఓ బీదర్ కర్ణాటక (అరెస్టెడ్)5.తోరత్ రాహుల్ ఆర్ ఓ అదిలాబాద్ (అరెస్టెడ్),6.సుమన్ జన్నీ (పరారీలో ఉన్నాడు),7. అభిషేక్ (పరారీలో ఉన్నాడు). ఈ కార్యక్రమంలో 1.జె.రవి పి అండ్ ఈఐ ఎస్ హెచ్ ఓ ఘట్కేసర్,ఎం.సంగీత బి అండ్ ఈఐ స్టేషన్ ఘట్కేసర్,వి.నందిని పి అండ్ ఈఎస్ఐ స్టేషన్‌ఘట్కేసర్‌మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులు పూర్తి చేయండి : కార్పొరేటర్ మేకల సునీత



**మల్కాజిగిరి, జనసముద్రం 21 మే**

మల్కాజిగిరి నియోజకవర్గం ,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పవర్ బోర్లా మరమ్మతులు చేయాలని, భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్, జలమండలి మేనేజర్ సునీల్ కుమార్ ను కలిసి కోరారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పవర్ బోర్లు పాడై నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని మరమ్మతులు చేసి ప్రజలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణాలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని వినితి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి సారవంతము అధిక దిగుబడికి రైతులు పొలాల్లో జీలుగు విత్తనాలు చల్లుకోవాలి

**జనసముద్రం న్యూస్ హన్మకొండ మే21:**

ఎల్కతుర్తి ది విశాల సహకార సంఘం లో సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మరియు వ్యవసాయ శాఖ అధికారి రాజ్ కుమార్ జీలుగ విత్తనములు అమ్ముట ప్రారంభించినారు. జీలుగా విత్తనం 30 కేజీల బస్తా 2140 రు. రైతులను ఉద్దేశించి అధ్యక్షులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులు తప్పకుండా పొలాల్లో పచ్చి రొట్టె అయినా జీలుగు విత్తనాలు వర్షం పడగానే చల్లుకోవాలని దీని ద్వారా భూమి సారవంతము అవును దిగుబడులు కూడా అధికంగా వచ్చును కావున రైతులు తప్పకుండా పొలాల్లో జీలుగుగా విత్తనములు చల్లవలెను. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుపతి చందు సీఈవో తిరుపతి శివకుమార్ సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# బోధనలో నైపుణ్యం పెంచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు



**బోనకల్, మధిర నియోజవర్గం,**
**ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మే 21:**

బోధనలో నైపుణ్యం పెంచుకుంటే తరగతి గదుల్లో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఎంఈఓ దామాల పుల్లయ్య తెలిపారు. మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బోధనలో నైపుణ్యాలు పెంచేందుకుగాను రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారినప్పుడే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్లిన పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మార్నింగ్ వాకర్స్ & షటిల్ ప్లేయర్లు

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే21)**

పెద్దేముల్ ఎస్ఐ గా దాదాపు 5 నేలల పాటు సమర్థవంతగా విధులు నిర్వర్తించి సంగారెడ్డి జిల్లా హత్నూర కు బధిలి పై వెళ్లిన శ్రీధర్ రెడ్డి ని మార్నింగ్ వాకర్స్ మరియు షటిల్ ప్లేయర్స్ ఘనంగా శాలువ పులదండలతో సన్మానించి మేమొంటోను అందజేసారు.




# సఫిల్ గూడ అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయండి

## - మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి,**
**జనసముద్రం న్యూస్ 21 మే..**



మల్కాజిగిరిజిహెచ్ఎంసి కార్యాలయంలోస్థానికులతోకలిసి మంగళవారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ డిప్యూటీ కమీషనర్‌రాజు ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్కను వెంటనే తొలగించి, అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చెయ్యాలని కోరారు. తీస్తున్న గుర్రపు డెక్కను తీయడానికి రాంకీ వాహనాలు సైతం రావట్లేదని అన్నారు.

అదేవిధంగా వాటర్ వర్క్స్ వారితో కలిసి చెరువులోకి మురికి నీరు రాకుండా చూడాలని తెలిపారు. పనిలో జాప్ చేస్తే నిరాహార దీక్ష చేపడతానని కార్పొరేటర్ శ్రవణ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయకుమార్, జోగు వెంకటేష్ , స్పైడర్ శ్రీనివాస్, నరేందర్, వీరేష్ యాదవ్, పాల్గొన్నారు.

# వైద్యం ఖర్చులకోసం పరితపిస్తున్న నిరుపేద కుటుంబం దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయగలరు

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్**



ఓడిపల్లి వనిత ( 40.) భర్త అంజయ్య గ్రామం కిష్టాపూర్, మండలంజన్నారం వారికి నిరుపేద కుటుంబం రెక్క ఆడితే గాని బొక్క ఆడనికుటుంబంఅలాంటి కుటుం బానికి అనుకోకుండా డెంగ్యూ మహమ్మారి సోకడంతో ఆర్థిక భారం విపరీతమై వైద్యానికి సరిపడా డబ్బులు లేక మనోవేదన చెందుతున్నారు ఎవరైనా దాతలు ఉంటే సహాయం చేయాలని వేడుకుంటున్నారు

జ్వరంతో బాధపడుతూ డెంగ్యూ జ్వరంగా మారి రక్త కణాలు, తెల్ల రక్త కణాల సంఖ్య బాగా తగ్గి కరీంనగర్ మౌనిక రెడ్డి హాస్పిటల్ లో సీరియస్ గా వైద్యం పొందుతుంది. వీరిది నిరుపేద కుటుంబం మేదర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.

సహాయ హృదయం కలిగిన దాతలు మీకు తోచిన సహాయ సహకారం అందించి ఆదుకోగలరని విజ్ఞప్తి. వారి సెల్ నెంబరు. 99 08 37 02 01. ఫోన్ పే గాని జీ పి చేయగలరు అని వేడుకుంటున్నారు.

# పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి బదిలి

- హత్నూర ఎస్ఐ గా స్థానచలనం
- ఉత్తర్వులు జారి చేసిన పోలీసు శాఖ



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే21)**

పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సోమవారం ఇక్కడ నుండి బదిలి అయ్యారు.ఈ మేరకు పోలీసు శాఖ ఉత్తర్వులు జారి చేసింది.పెద్దేముల్ మండల ఎస్ఐ గా దాదాపు 5 నేలలు మండలంలో ప్రజలకు సేవలు అందించారు. తాజాగా ఆయనను సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ కు బధిలి చేసారు.గత ఐదు నేలల కాలం లో మండల ప్రజలకు చెరువై పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల పట్ల ఎంత వినయంగా ప్రవర్తించే వారని పలువురు కొనియాడారు.నేరాలను అరికట్టడంలో నిరంతరము అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలందించారని ఆయన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పాస్టర్ ముసుగులో చెడు కార్యాలు చేస్తున్న సత్యవేదం

- అయ్యగారి దాటికి బలైయి పోయిన ఓ బాధీతుడు
- అబద్ధ ప్రచారాలకు తెర లేపిన అసత్య వేదం
- పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు
- ఫలితం కోసం ఎదురుచూస్తున్న బాధితులు

జనసముద్రం న్యూస్ మే 21

క్రైస్తవ సమాజం లో సేవ చేస్తున్నట్టు నటిస్తూ కంచె చేను మేస్తే..! అన్న సందంగా వారి మద్య, ద్వేషం, కపటం,అసూయలు,కక్షలు రంగరించి పోసుకుంటూ విధ్వంసం సృష్టిస్తూ ఖమ్మం, జెరూసలేమ్ హౌస్ ఆఫ్ వర్క్ షిప్ సేవకుడుగా చలామని అవుతున్న నన్నేటి సత్యవేదం గూర్చి కొన్ని నిజాలు

గత కొన్ని సంవత్సరాలుగా జెరూసలేమ్ హౌస్ ఆఫ్ వర్క్ షిప్ చర్చి కి సంబంధించి సంఘాల ఆస్తులను ఆక్రమించి తనదైన శైలిలో తన కొడుకు పేరు మీద రాద్దామన్న క్రమంలో తిరుమలాయపాలెం మండల పరిది, బిరోలు గ్రామంలో ఉన్న సంఘంపై కన్ను వేయగా అక్కడవారు గ్రహించి తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడంతో చేసేది ఏమిలేక క్షమాపన పత్రాన్ని బిరోలు వారికి పోలీస్ స్టేషన్లో సమర్పించి చల్లబడ్డాడు. అక్కడ వారితో నేను కాబట్టి వదిలేసానుసి.యస్. ఐ చర్చివారు అయితే కొట్టేవారు అని విమర్శించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేవాడు.

ఈ మద్య కాలం లో కొణిజర్ల మండల పరిధిలో ని చిన్న మునగాల గ్రామంలో ఉన్న చర్చి నందు అన్న ప్రసన్న కార్యక్రమానికి ఆహ్వానించలేదని సదరు వ్యక్తిని వ్యతిరేకించాడన్న కోపంతో ఆ కార్యక్రమానికి ఎవ్వరూ రాకుండా నన్నేటి సత్యవేదం, అతని భార్య అందరికి ఫోన్ చేసి మరీ వచ్చినవారిని కూడా వెనక్కి వెళ్ళిపోమ్మని హుకూం జారి చేసి వారి కిరాతక పర్వానికి తెర తీశారు.అతను సుమారు 500 మందికి తనకు ఉన్న స్థోమతలో భోజనాలు ఏర్పాటు చేయగా ఇలా వెళ్ళగొట్టటం వల్ల సదరు బాధితుడు ఎంతో నష్టపోయానని తన ఆవేదన వ్యక్తం చేశాడు..జెరూసలేమ్ హౌస్ ఆఫ్ వర్క్ షిప్ చర్చి కి సంబంధించిన సంఘస్తుడు అతని భార్య కలిసి సేవకుడికి,సంఘానికికూడాఎంతో సేవలందించారు. ఇటీవల2023సంవత్సరంలో అనారోగ్య కారణంగా (డెంగ్యూ) ఫీవర్తో తన భార్యను పోగోట్టుకున్నాడు. అప్పటి నుండి వివాహం కూడా చేసుకోకుండా తన బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కాలం గడుపుతున్నాడు.. సదరు బాధితుడు బీరోలు గ్రామంలో చర్చి కి సంబంధించిన డాక్యుమెంట్ పై వివరణ కోరగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఉన్నదనిఅబద్ధపు సమాధానంతో బుకాయిస్తున్నాడు..

తన డాక్యుమెంట్ ని ఇమ్మని వేడుకొనగా కనికరం లేకుండా ప్రవర్తిస్తున్న వైనం.. సత్య వేదం పాస్టర్ చేస్తున్న దుష్కార్యాలను ప్రశ్నించినందుకు ఆ సహోదరుని పై విషపూరిత వ్యాఖ్యలు చేసుకుంటూ విమర్శించడం,ఎన్నోఅనుమానాలకు తావిస్తోంది.

ఎక్కడ చర్చి మీటింగ్ జరిగిన నాకు వ్యతిరేకంగా వెళ్ళాడు కాబట్టే వాడి భార్య చచ్చింది అనడం ఎంతో బాధాకరం.. జాలి, దయ చూపించాల్సిన, వ్యక్తి ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాడో అని పలువురు విమర్శించిన అతనికి జ్ఞానోదయం కాకపోవడం కడు విషాదకరమైన సంఘటన. ఇంతటి దాష్టికానికి ఒడిగడుతున్నాడనే అపోహలు లేకపోలేదు.. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 28వ తారీఖున ఆంధ్రాలో, విస్సన్నపేట మండల పరిధిలోని తెల్లదేవరపల్లి గ్రామం బ్రాంచ్ లో ప్రత్యేక మందిర వార్షికోత్సవ వేడుక లో కూడా భార్యను చంపిన హంతకుడు వాడు వస్తే చంపండి అని సంఘం వారిని రెచ్చకొడుతుండగా రికార్డింగ్ చేసి, కొత్తగూడెం పోలీస్ స్టేషన్లోను విస్సన్నపేట పోలీస్ స్టేషన్లోను నన్నేటి సత్యవేదం మీద పిర్యాదు చేయడం జరిగింది. అక్కడ మాట్లాడిన మాటల్లో కూడా సి.యస్. ఐ చర్చి వాళ్ళైతే ఎప్పుడోవాన్ని తన్ని తరిమేసేవాళ్లు మీరు కాబట్టిఅన్నివిషయాలు తెలిసిన ఏమి మాట్లాడకుండా ఉంటున్నారని జనాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇంతకు ముందు కూడా అనేక చర్చి మీటింగ్లో అతనిని అంతమొందించాలని బహిరంగ వ్యాఖ్యలు చేశాడు.

దానికి ఉదాహరణగా గుంటూరులో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేశాడు. మార్చి 2వ తారీఖున ఉదయం 11:17 గంటల సమయంలో చర్చికి వచ్చిన వాళ్ళను జనాలతో తరిమేపించే దాష్టికానికి ఒడిగట్టి పైన ఉండి చర్చిలో ఉన్న సిసి కెమెరాలలో రికార్డ్ అవుతున్న దృశ్యాలను చూసుకుంటూ ఈ విషయంపై ఏమి మాట్లాడకుండా సునకానందం పొందుతూ తనదైన శైలీలో కీచక పర్వానికి తెర తీసిన దాష్టికుడు ఇతగాడి చేష్టలపై ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్లో పలుమార్లు ఫిర్యాదులు చేయడం జరిగిన ఫలితం శూన్యం.. ఇటువంటి అసత్య బోధకుడి పై చట్ట పరమైన చర్యలు తీసుకొని తన ఆగడాలకు అడ్డు కట్ట వేయాలని పలువురు సంగస్తులు కోరుకుంటున్నారు..

## క్రైస్తవులు ఈ విషయం తెలుసుకోవాలి: ఇండియన్ క్రిస్టియన్ ఫిలిప్ రాజా !



జనసముద్రం న్యూస్ మే 21ఖమ్మం:

చిన్న మునగాల సీయోను ప్రార్ధన మందిరం లో అయన మాట్లాడుతూ ప్రార్ధన మందిరాల్లో కానీ బహిరంగ సువార్త ప్రారంగణాలలో.. కానీ ఎవరికైనా యేసుక్రీస్తు ప్రభు వారి గురించి చెప్పే సందర్భంలో క్రీస్తు ‘ జననం, మరణం,పునరుద్దానం మరియు క్రీస్తు ప్రేమ వార్తలు మాత్రమే వెల్లడించాలి, ప్రచారం చెయ్యాలి తప్ప మరి ఏ విషయాలను.. ప్రస్థావించవద్దు అని డిమాండ్ తో పాటు క్రైస్తవ సమాజానికి సూచనలు తెలియచేసారు ఫిలిప్ రాజ మరి ఏ ఇతర మతాలు, మనిషిని కించరిచే ఏ వ్యతిరేక కార్యకలాపాలు చేయొద్దు అని హెచ్చరించారు నిజమైన క్రైస్తవులు దేవున్ని దుఃఖపెట్టేది గా కానీ.. ని పొరుగు వారికి కానీ ఇబ్బంది, నొప్పి కలిగించారాదు అని నొక్కి చెప్పారు భూమి పై జీవిస్తున్న ప్రతీ మానవుడు సురక్షితముగా జీవించాలి అని ప్రార్ధనలు చెయ్యాలి అని వ్యక్తపరిచారు..

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి:MLA BMR





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు మే21

తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి,ఇంచార్జీ వినోద్ కుమార్, నరేందర్,రాంశెట్టి లా థో కలిసి పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమావేశ ప్రారంభానికి ముందుగా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 30 రోజుల్లో నన్ను హక్కున చేర్చుకొని, కష్టపడి గెలిపించిన కార్యకర్తలకు శిరస్సువంచి ధన్యవాదాలు తెలుపుతున్న. కాంగ్రెస్ పార్టీ అంటే కుటుంబం లాంటిది.కొత్త, పాత తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ జండా కింద పని చేయాలి.పార్టీని విమర్శిస్తూ, దుస్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి.దేశానికే స్వాతంత్ర్యం అందించిన కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందుకు గర్వపడాలి.కొత్తగా పార్టీ పదవులు ఆశించేవారు, దరఖాస్తు సిద్ధం చేసుకొని ఇంచార్జీలకు ఇవ్వాలి.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు రోడ్లను బాగుచేస్తా. ఆరునూరైనా ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం.

మన ప్రభుత్వం చేసిన మంచి పనిని కార్యకర్తలు గ్రామాల్లో విసృతంగా ప్రచారం చేయాలి.తాండూరులో గతంలో శిలాపలకాలు వేశారు తప్ప, అభివృద్ధి ఎక్కడ చేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ గారు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గారు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ తాండూరు (మే21)

తాండూరు మండలానికి సంబంధించిన SGT ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్యాలను పెంపొందించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తేలిపారు.ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న అన్ని అంశాలను విద్యార్థులకు తరగతి గదుల్లో బోధించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలపై ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడే విధంగా పని చేయాలని అన్నారు.





మారుతున్న టెక్నాలజీలని దృష్టిలో ఉంచుకొని అధునాతన పద్ధతుల ద్వారా విద్యార్థులకు నైపుణ్యం పెంచే విధంగా ఉపాద్యాయులు బోధించాలని తెలియజేసారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలపై ఆరా తీసి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యేఅభినందనలుతెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## జూలై 9 దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండిలిసిఐటియు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్







జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే21)

సిఐటియు తాండూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య పార్క్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేసేదాకా తమ పోరాటం కొనసాగుతుందని అని అన్నారు కేంద్ర కార్మిక సంఘాల పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు బడా పెట్టుబడి దారులు కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు కార్మిక వర్గ సంపదని రాయితీల రూపంలో దోచిపెడుతున్నారు ,కార్మికులకు మాత్రం కనీస వేతనాలు 26,000 రూపాయలు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా వారి హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడం ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు.పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకుందని విమర్శించారు.

ఒకవైపు దేశంలో నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ మరోవైపు నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఈరోజు జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేస్తున్నామని అన్నారు.లేబర్ కోడ్ లను రద్దు చేసి 8 గంటల పని దినాలు అమలు చేయాలని కనీస వేతనాల అమలుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర కార్మిక వర్గ డిమాండ్లతో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మికుల వారికి అండగా కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోఅంగన్వాడీటీచర్స్ భేబి, అంజమ్మ,సంధ్య, స్వరూప,ఆశ వర్కర్స్ లక్ష్మి గ్రామపంచాయతీకార్మికులునర్సిములుఅంబరప్ప, దస్తప్పశామప్ప,చందు,లక్ష్మి,జగ్గమ్మబుజ్జమ్మ,దేవమ్మ, ఎల్లప,కిష్టప్ప,తధీతరులు పాల్గొన్నారు.

## లైసెన్సు కలిగిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలి : మండల వ్యవసాయ అధికారి వేణు

మనబూబాబాద్ జిల్లా ,
జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే 21..

గంగారం రైతు వేదిక లో మంగళ వారం రైతు నేస్తం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొని శాస్త్ర వేత్తల సూచనలను తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వేణు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పని సరిగా రసీదులు తీసుకోవాలని విత్తనాలను లైసెన్సు పక్క కలిగిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని అప్పుడే నకిలీ విత్తనాలుబారినుండిరైతులు బయటపడతారని. తద్వారా పంట నష్టం జరగదు అని అన్నారు.




విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను రైతులు పంట కాలం వరకు బద్రపర్చుకోవాలని గ్రామాల్లోకి అనుమతి లేకుండా వచ్చి విత్తనాలు ఎరువులు అమ్మే వారి దగ్గర కొనుగోలు చేయరాదని అలాంటివారు ఎవరైనా గ్రామాలలో కనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది.



# బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి . అరుణ్ బాబు.




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.**
నరసరావుపేట, కలెక్టరేట్ లో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో,టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు , జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పాల్గొన్నారు.
ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, ఇందులో బ్యాంకింగ్ రంగం వారు చేయూతనివ్వాలని తెలియజేయడం జరిగింది.
రుణాల మంజూరు విషయంలో బ్యాంకర్లు నిర్లక్ష్య వైఖరిని వీడాలని తెలియజేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే లోన్ లను అర్హులకు జాప్యం లేకుండా అందజేయాలని సూచిస్తూ.. పల్నాడు జిల్లాలో ఏ బ్యాంక్ పరిస్థితి చూసినా రుణాలు మంజూరు తక్కువగా ఉందని, ఈ సంఖ్యను పెంచాలని ఆదేశించటం జరిగింది.

# శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవములు

## 20.5.2025 మంగళవారం నుండి 22.5.2025 గురువారం వరకు జరుగునున్న ఉత్సవములు





**జనసముద్రం న్యూస్, మే 21, వెల్దుర్తి మండలం :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో వెలసి యున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవములు 20.5.2025 మంగళవారం నుంచి 22.5.2025 గురువారం వరకు జరుగునున్నాయి. 22.5.2025 హనుమజ్జయంతి రోజున ఉదయం నాలుగు గంటలకు నగర సంకీర్తన 4.30 నిమిషాలకుగణపతిపూజమరియు పుణ్యాహవచనం, క్షీరాభిషేకం, ఉదయం 6గం.లకు నాగవల్లిదళ సహస్రనామార్చన, ఉదయం 8గం.లకు హనుమాన్ చాలీసా పారాయణం మన్య సూక్త పారాయణం, ఉదయం 9గం.లకు లోకకళ్యాణార్ధం సమస్త జనావళి సంరక్షణార్ధం, సధ్యసువృష్టిప్ర్యాప్తర్ధం, గ్రామ అభివృద్ధ్యర్ధం, మన్యుసూక్త సహిత రుద్ర హెూమం ఉదయం 10 గంటలకు కోలాటం నృత్య ప్రదర్శన రాత్రి 9 గంటలకు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు మరియు భజన కార్యక్రమాలు జరుగును. 22.5.2025 గురువారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహా అన్నదాన కార్యక్రమం జరుగును. అలాగే 22 5 2025 గురువారం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి రథోత్సవం కలదు. కావున శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారికృపకుపాత్రులు కాగలరని కోరడమైనది.

# ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ సంస్థ)








**- ప్రజా సంబంధాల విభాగం, హైదరాబాద్**
**- సింగరేణి భవిష్యత్తుకు యువతరం అధికారులు బాసటగా నిలవాలి**
**- మూడేళ్లలో అనుభవజ్ఞులైనఅధికారులందరి పదవీ విరమణ**
**- యువ అధికారులకు సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన, ఆచరణ అత్యవసరం**
**- సింగరేణి చరిత్రలో తొలిసారిగా 762 మంది మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లలకు సీ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం**
**- కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ చర్యలకు అధిక ప్రాధాన్యత**

**సింగరేణి భవన్, జనసముద్రం న్యూస్, మే 21,**
సింగరేణిసంస్థలోరానున్నమూడేళ్లలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ సింగరేణి అధికారులు ఇప్పటి నుండే సంస్థ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, వ్యాపార విస్తరణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని, సంస్థ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు.
సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా సింగరేణి వ్యాప్తంగాఉన్న ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులైన మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లతో ఆయన మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్తవ్య ప్రబోధం చేశారు.
అన్ని ఏరియాల నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 762 మంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుత బొగ్గు ధర దేశంలో ఏ ఇతర బొగ్గు కంపెనీల కన్నా చాలా ఎక్కువగా ఉందని, కనుక వినియోగదారులు తక్కువ ధరకు బొగ్గు లభించే వైపు మొగ్గు చూపుతున్నారని,
ఇది చాలా ప్రమాదకరం కనుక కనీసం టన్నుకు వెయ్యి రూపాయలు తగ్గించే విధంగా సింగరేణి వ్యాప్తంగా ఉత్పాదకత పెంచాలని, ఉత్పత్తి వ్యయం తగ్గించాలని, ఇందుకు యువ అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాత గనులు కొన్ని మూతబడుతున్న నేపథ్యంలో, ఒడిశాలోని నైనీ బ్లాకు, కొత్తగూడెంలో వి కే ఓ సి, ఇల్లందులో
జే కే ఓసి, బెల్లంపల్లిలో గోలేటి ఓసిల నుండి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నామని, తద్వారా 20 మిలియన్ టన్నుల అదనపు ఉత్పత్తి సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. కనుక ఈ ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు.
అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టడానికి సింగరేణి సంస్థ ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు.
కానీ రానున్న కాలంలో సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. పర్యావరణ ఆంక్షలు, బొగ్గు నిల్వల తరుగుదల వల్ల మరో 20 ఏళ్లలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, తద్వారా బొగ్గు ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. కనుక సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తిదారులకు సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తున్నందువల్ల ఈ రంగంలో సింగరేణి మంచిఅవకాశాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు.
అలాగే ఇతర ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని, దీనికోసం మూడు ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. అవసరమైతే ఇతర కంపెనీలతో కలిసి జాయింట్ వెంచర్ గా కూడా ఈ రంగాల్లో ముందుకు వెళ్తామన్నారు. ఇప్పటికే సింగరేణి ఓవర్ బర్డెన్ నుంచి ఇసుక తయారీ యూనిట్లను ఏర్పాటు చేసిందని, అలాగే ఫ్లై యాష్ నుండి, కార్బన్ డయాక్సైడ్ నుండి ఇతర ఉత్పత్తులు సాధించడానికి రంగం సిద్ధమైందన్నారు. దీనికి ముందస్తుగా సింగరేణి ప్రాంతంలో జియో కెమికల్ లేబరేటరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.
రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారు 20వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనిలో సింగరేణి కనీసం నాలుగు నుంచి ఐదు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పూనుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2000 మెగావాట్లకు పెంచుతున్నామని, ఒడిశాలో మరో1600మెగావాట్లప్లాంట్ఏర్పాటుచేయబోతున్నామన్నారు.
తద్వారా రాష్ట్రంలో అత్యధిక థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా సింగరేణి నిలవబోతుందన్నారు. సింగరేణి బహుముఖ విస్తరణ చర్యల పైన, ఆర్థిక స్థితిగతులపైన భవిష్యత్తులో సింగరేణికి నాయకత్వం వహించనున్న నేటి యువ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్న ఉద్దేశంతోటే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ల ద్వారా వివిధ విషయాలను లోతుగా వివరించారు. ఆ తరువాత ఏరియాల నుండి యువ అధికారులు తమ సలహాలను, సూచనలను, సందేహాలను కూడా వ్యక్తం చేశారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. కొత్తగూడెం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఛైర్మన్ తో పాటు, డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు, శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ, శ్రీ కె.వెంకటేశ్వర్లు, జీఎం సి పి పి శ్రీ మనోహర్, కార్పోరేట్ జీఎం లు ఇంకా వివిధ విభాగాల అధికారులు, హైదరాబాద్ కార్యాలయం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం మార్కెటింగ్ శ్రీ ఎన్.వి.రాజశేఖర్ రావు, అన్ని ఏరియాల జీఎం లు పాల్గొన్నారు.

# మృత్యుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ,మే,21(జనసముద్రం న్యూస్)
సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార కనకయ్య మృతి చెందారు, ఈ విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొప్పు శివకుమార్, మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కనకయ్య మృతి ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు,
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బీరేల్లి రామస్వామి, కొప్పుల శ్రీరాములుగౌడ్,భరత్గౌడ్,గ్యార ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు .



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.**
ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నందు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, గురజాల నియోజకవర్గం లోని పట్టణాల అభివృద్ధి గురించి చర్చించి, నిధులను కోరగా మంత్రివర్యులు పొంగూరు నారాయణ గారు సానుకూలంగా స్పందించి, పిడుగురాళ్ల మున్సిపాలిటీ లోని సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం కొరకు రూ. 5 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా గురజాల మున్సిపాలిటీలోని సుంకర కుంట చెరువు పూడికతీత, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ చుట్టూ లైటింగ్ మరియు సుందరీకరణకు గాను రూ. 2 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. మరియు గురజాల మున్సిపాలిటీ పరిధిలోని “మాచర్ల – గుంటూరు రోడ్డు”లో రోడ్డుకి ఇరువైపులా మెయిన్ డ్రైన్స్ మరియు అవుట్ ఫాల్ డ్రైన్స్ నిర్మాణం కొరకు రూ. 3 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. అభివృద్ధి పనులకు నిధులను అడుగగానే సానుకూలంగా స్పందించి, నిధులను మంజూరు చేసినందుకు గాను యరపతినేని శ్రీనివాసరావు మంత్రివర్యులు పొంగూరు నారాయణ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పతకాల వేటలో దూసుకుపోవాలి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

## వెయిట్ లిఫ్టర్ నీలం రాజుకు ఆర్థిక సహాయం..!



**జనసముద్రంన్యూస్, మే 21. వెల్దుర్తి :**
వేదిక స్వదేశమైనా,, విదేశమైనా క్రీడా పోటీల్లో దూసుకుపోవాలని నియోజకవర్గ క్రీడాకారులకు మాచర్ల శాసనసభ్యులు జూలకట్టి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చిన మేరకు జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ కొమెర నీలం రాజు కు రూ.లక్ష,61 వేల 200రూ.ల నగదును అందజేశారు.
అనంతరం క్రీడాకారులు వెయిట్ లిఫ్టర్స్ సాధించిన పతకాలను ఎమ్మెల్యే కు చూపించగా... వారిని ఆయన అభినందించారు. ఈ ఏడాది జనవరి 31 న ఉత్తరాఖండ్ లో 67 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో నీలం రాజు గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో నీలం రాజును ఎమ్మెల్యే జూలకంటి ఘనంగా సన్మానించి.., భవిష్యత్తు పోటీలకు ఏ అవసరం ఉన్న అన్ని విధాలకు సహకరిస్తారని హామీ ఇచ్చారు. వెయిట్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేసుకోవడానికి ఒలంపిక్ వెయిట్ లిఫ్టింగ్ బార్ బేరింగ్ సెట్ లిఫ్టింగ్ వెయిట్స్ కావాలని ఎమ్మెల్యే ను నీలంరాజు కోరడం జరిగింది. ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు నగదును అందజేశారు జూలకంటి. ఈ కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, హనుమాన్ జిమ్ నిర్వాహకులు ఆది విష్ణు యాదవ్, వెయిట్ లిఫ్టర్స్ మంజుల అశోక్, కందుకూరి హేమావతి, అప్పల మల్లిఖార్జునరావు, రాకేష్ రణధీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాన్షును ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నేత యశిల్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.21)జనసముద్రం న్యూస్ భువనగిరి:**
మాజీ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు యాదిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.దర్శనానికి వెళ్లే ముందు ఆయనకు భువనగిరి పట్టణంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.
వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముష్టికుంట్ల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బోయినపల్లి వెంకటేశ్వర్లు



**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జన సముద్రం న్యూస్ మే 21:**
మండలంలోని ముష్టికుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బోయినపల్లి వెంకటేశ్వర్లు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప అధ్యక్షుడిగా కొట్టా వినయ్ కుమార్, సెక్రటరీగా షేక్ జానీ మియా, జాయింట్ సెక్రెటరీగా చిట్టి చెట్టు మురళి, కోశ అధికారిగా సురభి నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరావు, జడ్డ గోపాల్, షాజహాన్, అమ్రేసి ప్రమీల, బోనకల్ మండలం అధ్యక్షుడు దుర్గారావు, ముస్తఫా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భగవద్గీత విజేతలకు 26న బహుమతులు పంపిణీ



**జనసముద్రం న్యూస్ మే 21( పామిడి)**
పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రంలో భగవద్గీత పోటీల యందు విజేతలకు గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన సందర్భంగా ఈనెల 26న బహుమతులు పంపిణీ చేయబడును. మంగళవారం 1వ తరగతి నుండీ 10వ తరగతి చదువుతున్న పామిడి పట్టణ విద్యార్థులకు భగవద్గీత 12వ అధ్యాయము మనన పోటీలు నిర్వహించారు. ఇందులో 49మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు.ఈ పోటీలకు రాజకుమార్ శర్మ, టిటి. శ్రీనివాసరావు,గీత,ఉమాబాయి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.
ఈకార్యక్రమంలోశ్రీమతిసీతమ్మ,యంహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, దత్త భోగేశ్వర విశ్వనాథ్,పత్ర.శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేవాలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram